News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :244 | ఖమ్మం | బుధవారం, అక్టోబర్ 7, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# త్వరగా తేల్చండి

## సర్వేలో 45 ఎకరాల భూమి తేడా ఉన్నట్టు గుర్తింపు



- ఎర్రవల్లి భూములపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష...
- కేసీఆర్ కుటుంబానికి నోటీసులు!
- ఎర్రవల్లిలో మిగతా 45 ఎకరాలు ఎక్కడ ఉందో తేల్చండి
- అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశం
- రికార్డులు సమర్పించాలని కేసీఆర్ కుటుంబానికి నోటీసులు
- అదే భూమిలో అమరవీరుల కాలనీ నిర్మాణానికి ఆదేశం
- రెండు గ్రామాల్లో సర్వే వివరాలను సీఎంకు తెలిపిన అధికారులు
- జూన్ 2 నాటికి నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు సూచన

హైదరాబాద్

ఎర్రవల్లి, వెంకటాపురం భూములపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. 2 గ్రామాల్లో సర్వే వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఎర్రవల్లి సర్వే నెంబర్ 325లో రికార్డుల ప్రకారం 388 ఎకరాల భూమి ఉండగా క్షేత్రస్థాయిలో సర్వేలో మాత్రం 343 ఎకరాలు మాత్రమే ఉందని అధికారులు తెలిపారు. మిగతా 45 ఎకరాలు ఎక్కడుందో తేల్చాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాల భూముల సర్వే నివేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎర్రవల్లిలోని సర్వే నంబర్ 325లో రెవెన్యూ రికార్డుల ప్రకారం 388 ఎకరాలు ఉండగా, క్షేత్రస్థాయి సర్వేలో కేవలం 343 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. దీంతో గల్లంతైన 45 ఎకరాల భూమి ఎక్కడుందో వెంటనే గుర్తించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ భూమిని గుర్తించేందుకు ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాలకు సర్వే నోటిఫికేషన్లు జారీ చేయాలని సీఎం ఆదేశాలు వివరాలు 2లో..



## ప్రభుత్వ అధినేతగా 25ఏళ్లు

- మోదీని ప్రశంసించిన కేబినెట్
- కీలక ప్రతిపాదనలకు ఆమోదం
- 'దేశమే ప్రథమం, పౌరుడే తొలి ప్రాధాన్యం' అనే సూత్రంతో ముందుకు వెళుతున్నారని ప్రశంస
- మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ వరుసగా విజయాలు సాధించారని గుర్తు చేసిన కేబినెట్
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఈక్విటీ పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా 10వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసే ప్రతిపాదనకు ఆమోద ముద్ర
- ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు

# నేడే చివరి రోజు

- ఎస్ఐఆర్ - నేటితో ముగియనున్న అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు
- ఎస్ఆర్ఐలో అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు నేటితో ముగియనుంది
- రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఏడున్నర లక్షల దరఖాస్తులు రాగా అందులో హైదరాబాద్ కోర్ అర్బన్‌లోనే 4,64,685 ఉన్నాయి.



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో మరో దశ నేటితో ముగియనుంది. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల దరఖాస్తులకు నేడే చివరి రోజు. ఆగస్టు 17న ముసాయిదా జాబితా ప్రకటించిన ఎన్నికల కమిషన్ అదే రోజు నుంచి అభ్యంతరాలు, క్లెయిమ్‌లు స్వీకరిస్తోంది. ఎన్యుమరేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 73.39 వేల ఓట్లు పోయాయి. వాటిపై ఇవాల్టి వరకు రాష్ట్రవ్యాప్తంగా 7,56,180 అభ్యంతరాలు, క్లెయిమ్‌లు వచ్చినట్లు సీఈవో కార్యాలయం తెలిపింది. అందులో క్యూర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల నుంచే 4,64,685 ఉన్నాయి. హైదరాబాద్ జిల్లాలో 2,65,788 అభ్యంతరాలు, క్లెయిమ్‌లు రాగా రంగారెడ్డి జిల్లాలో 1,06,608 మేడ్చల్ మల్కాజిగిరిలో 92,289 వచ్చాయి. వివరాలు 2లో..

# కరవు కోరల్లో మండలాలు



- తెలంగాణలో కరవు పరిస్థితులు..
- 320 మండలాల్లో తీవ్ర దుర్భిక్షం
- తెలంగాణలో 320 మండలాల్లో తీవ్ర కరవు పరిస్థితులు
- ఎల్ నినో ప్రభావంతోనే ఈ పరిస్థితి అని ప్రాథమిక అంచనా
- సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు సీఎస్ ఆదేశం
- కరవుపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం
- కేంద్ర సాయం కోరేందుకు ఢిల్లీకి వెళ్లనున్న మంత్రుల బృందం

హైదరాబాద్

ఎల్ నినో ప్రభావంతో తెలంగాణలో కరవు తీవ్రత ఆందోళనకరంగా మారింది. ప్రాథమిక అంచనాల ప్రకారం, రాష్ట్రంలోని 18 జిల్లాల్లో గల 320 మండలాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 621 మండలాలు ఉండగా, అందులో సగానికి పైగా మండలాలు కరవు కోరల్లో చిక్కుకున్నట్లు స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులపై తక్షణమే సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జజూ అధికారులను ఆదేశించారు. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రణాళిక, రెవెన్యూ, భూగర్భ జల, వ్యవసాయం, పంచాయతీ రాజ్ వంటి వివిధ శాఖల నుంచి పూర్తి సమాచారాన్ని వివరాలు 2లో..

## విపక్షాల 'సేవ్ డెమొక్రసీ' పాదయాత్ర

- ఈసీ కార్యాలయం ముట్టడికి ఇండీ కూటమి ఎంపీల పిలుపు
- పలు ప్రాంతాల్లో ఇంటర్నెట్, మొబైల్ డేటా బంద్
- పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాల్సిందే: రాహుల్ గాంధీ
- సేవ్ డెమోక్రసీ పేరుతో దిల్లీలో విపక్ష ఎంపీల ర్యాలీ
- సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్

రోడ్డుపై బైఠాయించిన ఎంపీలు- రాహుల్, ప్రియాంక అరెస్ట్





## భారత వాయుసేన నూతన చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్

- భారత వైమానికదళం కొత్త అధిపతిగా అశుతోష్ దీక్షిత్
- వైమానికదళంలో 4 దశాబ్దాలుగా అశుతోష్ దీక్షిత్ సేవలు
- అక్టోబర్ 31 బాధ్యతలు స్వీకరణ

## వచ్చే నెల నుంచి మరింత పెరగనున్న

# కరెంట్ బిల్లు



- విద్యుత్ వినియోగదారులపై 'ట్రూ-అప్' ఛార్జీల భారం
- రెవెన్యూలోటును భర్తీ చేసేందుకు ట్రూ-అప్ పేరుతో మొత్తం రూ.7,635.22 కోట్లను వినియోగదారుల నుంచి వసూలు
- చేసుకునేందుకు డిస్కంలకు ఈఆర్‌సీ అనుమతినిచ్చింది
- ఈ మేరకు డిస్కంలు వినియోగదారుల నుంచి వసూలు చేయనున్నాయి.
- కొత్తగా రైతు డిస్కం ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో ఈ పిటిషన్లను కొంతకాలం పెండింగ్ పెట్టాలని ప్రభుత్వం ఈఆర్‌సీకి గత మార్చిలో విజ్ఞప్తి
- సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా తాజాగా మళ్లీ ఈఆర్‌సీ ఆదేశాలు జారీ

హైదరాబాద్

తెలంగాణలో విద్యుత్ వినియోగదారుల నుంచి రూ.5,420.23 కోట్ల ట్రూ-అప్ ఛార్జీలను వసూలు చేసుకునేందుకు డిస్కంలకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీ ఈఆర్‌సీ) అనుమతినిచ్చింది. ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. 2022-23లో విద్యుత్ కొనుగోలుకు అదనంగా ఖర్చు చేసిన సొమ్ముకు 2023-24కు సంబంధించి ఏర్పడే రెవెన్యూ లోటును కలిపి ట్రూ-అప్ పేరుతో మొత్తం రూ.7,635.22 కోట్లను వినియోగదారుల నుంచి వసూలుకు అనుమతించాలని కోరుతూ 2025 నవంబర్ 10న ఎస్పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్ డిస్కంలు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలిలో పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషన్లపై బహిరంగ విచారణ వివరాలు 2లో..

## మోదీ, షా, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారు



- వారు చేసింది దేశద్రోహమే: రాహుల్ గాంధీ
- మోదీ, షా, భగవత్, సీఈసీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు
- వీరు ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారని మండిపాటు
- లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో మాట్లాడటానికి ఈసీకి ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించిన రాహుల్?

# గవర్నర్ కోటలో సోషల్ ఇంజనీరింగ్



**హైదరాబాద్ :** తెలంగాణ శాసనమండలిలో నవంబర్‌లో మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు ఖాళీ అవుతున్నాయి. మూడు ఎమ్మెల్సీ స్థానాల కోసం పార్టీలో ఊహించని స్థాయిలో పోటీ నెలకొంది. ఇటీవలే ప్రకటించిన పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలు రెండింటినీ రెడ్డి సామాజికవర్గానికే కేటాయించడంపై సోషల్ మీడియా వేదికగా, పార్టీ శ్రేణుల్లో విమర్శలు వ్యక్తమయ్యాయి. అందుకే సామాజిక సమీకరణాలను దారిలోకి తెచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలోని స్థానాలను పూర్తిగా బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు కేటాయించే వ్యూహంతో ముందుకు వెళ్తోంది. ఈ నామినేషన్లలో తెలంగాణ ఉద్యమకారులకు, త్యాగాలు చేసిన కుటుంబాలకు ప్రాధాన్యమివ్వాలనే నిర్ణయం బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా తెలంగాణ తొలితరం ఉద్యమ నేత, ఆత్మగౌరవ ప్రతీక అయిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కుటుంబానికి గవర్నర్ కోటాలో ఓ ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించే ఆలోచనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. పద్మశాలి సామాజికవర్గానికి చెందిన బాపూజీ కుటుంబానికి, వారి కుమార్తెకు ఈ అవకాశం కల్పించడం ద్వారా అటు ఉద్యమకారులను గౌరవించినట్లవుతుందని, ఇటు కీలకమైన బీసీ ఓటు బ్యాంకుకు స్పష్టమైన సంకేతం ఇచ్చినట్లవుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ మూడు స్థానాల భర్తీతో పార్టీలోని అసంతృప్తిని చల్లార్చడమే కాకుండా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పక్కా సామాజిక ప్రాతిపదికను సిద్ధం చేసుకోవాలని అధిష్టానం యోచిస్తోంది. పద్మశాలి, గౌడ, ముదిరాజ్ లేదా ఎస్సీ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం వహించే సీనియర్ నేతలు, కేడర్‌లో పట్టున్న ఉద్యమకారుల పేర్లను నివేదికల రూపంలో సేకరిస్తున్నారు. గ్రాడ్యుయేట్ స్థానాల్లో ఓపెన్ కేటగిరీకి ప్రాధాన్యత లభించడంతో, ఈ నోటిఫికేషన్‌లో అణగారిన వర్గాలకే పెద్దపీట వేయకపోతే సామాజిక న్యాయం నినాదానికి విఘాతం కలుగుతుందనే అభిప్రాయం పార్టీ అగ్రనేతల్లోనూ నెలకొంది. గవర్నర్ కోటా నామినేషన్ల చట్టబద్ధత, నియామకాల ప్రక్రియపై గతంలో కోర్టు కేసులు నడవడం, సుప్రీంకోర్టు పరిణామాలు కూడా ఈ నామినేషన్లపై ప్రభావం చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. న్యాయపరమైన అంశాలను అధిగమించి, రాజ్యాంగ నిబంధనలకు కట్టుబడి కళలు, సామాజిక సేవ, సాహిత్యం లేదా ప్రజా సేవలో అనుభవం ఉన్న బీసీ, ఎస్సీ నేపథ్యమున్న నాయకుల పేర్లను గవర్నర్ ఆమోదానికి సిఫార్సు చేయాలని మంత్రివర్గం సన్నాహాలు చేస్తోంది. నవంబర్ ఎమ్మెల్సీ రగడ కాంగ్రెస్ పార్టీకి అటు ఉద్యమకారులను ఆదుకోవడానికి, ఇటు సామాజిక న్యాయాన్ని నిలబెట్టుకోవడానికి ఒక రాజకీయ అవకాశంగా మారింది. కొండా లక్ష్మణ్ బాపూజీ కుటుంబానికి దక్కే అవకాశంతో పాటు మిగిలిన రెండు స్థానాల్లో ఎవరికి చోటు లభిస్తుందనేది తెలంగాణ పొలిటికల్ వర్గాల్లో ఆసక్తికర చర్చగా మారింది. బీసీ, ఎస్సీల మేళవింపుతో కూడిన ఈ వ్యూహం ఫలిస్తే, రేవంత్ రెడ్డి మార్క్ సోషల్ ఇంజనీరింగ్‌కు క్షేత్రస్థాయిలో మంచి మైలేజ్ లభించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# ప్రతిపక్షం స్థాయికి కాక్రోచ్‌లు




**న్యూఢిల్లీ :** భారత జాతీయ రాజకీయాల్లో ప్రధాన ప్రతిపక్షాలు ఇతరులకు తోక పార్టీలుగా మారిన తీరు దేశ ప్రజాస్వామిక చరిత్రలోనే మునుపెన్నడూ చూడని విచిత్ర స్థితిని ఆవిష్కరిస్తోంది. వందేళ్లకు పైగా చరిత్ర, దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన నేపథ్యం ఉన్న కాంగ్రెస్ పార్టీ మొదలుకుని.. ప్రాంతీయ అస్తిత్వాలతో పుట్టుకొచ్చిన విపక్షాల వరకు అన్నీ నేడు స్వయంప్రకటిత కాక్రోచ్ జనతా పార్టీకి తోకలుగా మారిపోయాయి. ప్రజాసమస్యలపై స్వతంత్రంగా ప్రజలను కూడగట్టి ఉద్యమాలు నిర్మించే సత్తా నశించిపోవడంతో, సోషల్ మీడియా ఆధారిత కాక్రోచ్ బ్యాండ్‌వాగన్‌ను ఎక్కి తమ ఉనికిని కాపాడుకునేందుకు విపక్షాలన్నీ తహతహలాడుతున్నాయి. తాము అజెండా నిర్దేశించాల్సింది పోయి, ఒక అపరిపక్వ డిజిటల్ గ్రూప్ వెనుక దాక్కుని యాత్రలు, ధర్నాలు నిర్వహించడం ప్రధాన విపక్షాల రాజకీయ శూన్యతను స్పష్టంగా బయటపెడుతోంది. ఇటీవల ముంబైలోని శివాజీ పార్క్, దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికలుగా కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో జరిగిన నిరసనలను గమనిస్తే ఈ రహస్యం సులువుగానే అర్థమవుతుంది. ఎన్నికల సంఘంపై నిందలు వేయడమే ఏకైక పనిగా పెట్టుకున్న ఇండియా కూటమి పార్టీలు, నేరుగా తమ పార్టీ జెండాలతో బయటకు వస్తే ప్రజల్లో మైలేజ్ రాదని గ్రహించాయి. అందుకే సీజేపీ అనే బోర్డును ముందుంచి, తెరవెనుక నుంచి కాంగ్రెస్, ఆప్, లెఫ్ట్ తదితర విపక్షాలు ఈ ఉద్యమాలకు తెరతీశాయి. పేరుకు యువత, జెన్-జీ ఆందోళనలని సోషల్ మీడియాలో డబ్బా కొట్టుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో బారికేడ్లను నెట్టి, పోలీసులతో ఘర్షణ పడుతూ అరెస్టులవుతున్న వారిలో అత్యధికులు ఆయా రాజకీయ పార్టీల అనుబంధ విద్యార్థి, యువజన విభాగాల కార్యకర్తలేనన్నది బహిరంగ రహస్యం. వాస్తవానికి నేటి సరికొత్త తరం యువతకు తమ కెరీర్, నైపుణ్యాలు, ఉద్యోగావకాశాలు, స్టార్టప్‌లే ప్రధానం తప్ప.. ఇలాంటి రాజకీయ ముసుగుల కోసం నెలల తరబడి రోడ్లెక్కి నిరసనలు చేసే తీరిక, ఆసక్తి ఎంతమాత్రం లేవు. కేవలం కొందరు డిజిటల్ ఇన్‌ఫ్లుయెన్సర్లు, సోషల్ మీడియా రీల్స్ సరదాతో వైరల్ అవుతున్న హైటెక్ ఆందోళనకారులను అడ్డం పెట్టుకుని, పార్టీల క్యాడర్‌ను తరలించి ఒక కృత్రిమ ప్రజా తిరుగుబాటును సృష్టించేందుకు విపక్షాలు పడరాని పాట్లు పడుతున్నాయి. ప్రస్తుతం దేశ రాజకీయ ముఖచిత్రంలో అసలైన ప్రధాన ప్రతిపక్షంగా కాక్రోచ్ లే వ్యవహరిస్తుండగా, పార్లమెంట్‌లో కూర్చున్న కాంగ్రెస్ వంటి వ్యవస్థాగత పార్టీలన్నీ నామమాత్రపు డమ్మీ లుగా మిగిలిపోయాయి. కేంద్ర ప్రభుత్వాన్ని విధానపరంగా నిలదీయడంలో, పాలనాపరమైన వైఫల్యాలపై ప్రజల్లో బలమైన చర్చను లేవనెత్తడంలో అధికారిక విపక్షాలు ఘోరంగా చేతులెత్తేశాయి. తమ స్వయంకృతాపరాధాలతో ప్రజల విశ్వసనీయతను కోల్పోయి, ఇప్పుడు ఒక నాన్-పొలిటికల్, నాన్-సీరియస్ గ్రూప్ విసిరే ఎంగిలి రొట్టెల కోసం, వారు కల్పించే వేదికల మైలేజ్ కోసం వెంపర్లాడే దుస్థితికి దేశంలోని ప్రతిపక్షాలన్నీ దిగజారాయి. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సైతం తన ప్రధాన ప్రతిపక్ష పాత్రను అధికారికంగానే కాక్రోచ్ జనతా పార్టీకి రాసిచ్చేస్తే మంచిదేమో అన్న సెటైర్లు రాజకీయ విశ్లేషకుల నుంచి వినిపిస్తున్నాయి. ప్రజాక్షేత్రంలో ప్రజల నాడిని పట్టుకుని పోరాడే దమ్ము లేక, ప్రతీదానికీ ఈవీఎంలు, ఎన్నికల సంఘం అంటూ సాకులు వెతుక్కుంటూ కాలం గడిపే పార్టీలకు రాజకీయం చేయడం చేతకానట్లే.

# హిజ్రాల దందాలో పురుషులు



**హైదరాబాద్:** హైదరాబాద్: నగరంలో బహిరంగ ప్రదేశాల్లో డబ్బులు డిమాండ్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. తాజాగా జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఓ ఃఓచి కారును అడ్డుకుని డబ్బులు డిమాండ్ చేసిన ఘటనలో నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసుల దృష్టికి వెళ్లింది. పోలీసుల వివరాల ప్రకారం.. నిందితులు మహిళల మాదిరిగా చీరలు ధరించి, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల వేషధారణలో రోడ్డుపైకి వచ్చారు. అనంతరం జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఓ ఃఓచి కారును అడ్డుకుని అందులో ఉన్న వ్యక్తి నుంచి డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. నలుగురు కలిసి కారును అడ్డుకోవడంతో వాహనదారుడు ఇబ్బందికి గురైనట్లు తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారాన్ని కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది వైరల్‌గా మారింది. ఈ వీడియోపై స్పందించిన పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. అనంతరం కారును అడ్డుకున్న నలుగురిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రాథమిక విచారణలో వారు పురుషులేనని, డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశంతో మహిళల మాదిరిగా దుస్తులు ధరించినట్లు పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్, మార్కెట్లు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లో డబ్బులు అడుగుతున్న కొందరి వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఫిర్యాదులు గతంలోనూ వచ్చాయి. కొన్నిసార్లు డబ్బులు ఇవ్వకపోతే ఒత్తిడి చేయడం, వాహనాలను అడ్డుకోవడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పలువురు ఫిర్యాదు చేస్తున్నారు. ఇటీవల ఓ గృహప్రవేశ కార్యక్రమానికి వెళ్లిన కొందరు వ్యక్తులు భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసిన ఘటన కూడా చర్చనీయాంశంగా మారింది. ఒక మహిళను ఇబ్బంది పెట్టి రూ.50 వేల వరకు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఇలాంటి ఘటనలపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలనే డిమాండ్లు పెరిగాయి. అయితే ఈ ఘటనలను మొత్తం ట్రాన్స్‌జెండర్ సమాజానికి ఆపాదించకూడదని సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు. చట్టవిరుద్ధంగా డబ్బులు వసూలు చేసే వ్యక్తులపై వారి లింగ గుర్తింపుతో సంబంధం లేకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఘటనలో నలుగురి అరెస్టుతో మరోసారి నగరంలో బహిరంగ ప్రదేశాల్లో డబ్బుల వసూళ్ల అంశం చర్చకు వచ్చింది. ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా వాహనాలను అడ్డుకోవడం, బెదిరింపులకు పాల్పడటం వంటి చర్యలను సహించబోమని పోలీసులు స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. వైరల్ వీడియో ఆధారంగా ప్రారంభమైన ఈ కేసులో తదుపరి దర్యాప్తులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## త్వరగా తేల్చండి

-మొదటిపేజీ తరువాయి

జారీ చేశారు. అంతేకాకుండా, సంబంధిత రెవెన్యూ రికార్డులను సమర్పించాలంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి నోటీసులు ఇవ్వాలని స్పష్టం చేశారు.

సర్వే నంబర్ 325లోని భూమిని అమరవీరుల కుటుంబాల కోసం కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్కడ 'అమరవీరుల కాలనీ' నిర్మించి, వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని సూచించారు. ఈ నిర్మాణ బాధ్యతలను హౌసింగ్ బోర్డుకు అప్పగిస్తూ, జూన్ 2వ తేదీ నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు.

మాజీ సీఎం కేసీఆర్‌కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసరాల్లోని ప్రభుత్వ, అసైన్డ్ భూములపై సమగ్ర విచారణ జరపాలని గతంలో అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ ఆదేశాల మేరకే రెవెన్యూ అధికారులు ఇటీవలి వారాల్లో ఈ ప్రాంతంలో సర్వే నిర్వహించి, నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

## నేడే చివరి రోజు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో అత్యధిక దరఖాస్తులు హైదరాబాద్ జిల్లాలోనే ఉండగా ములుగు జిల్లాలో కేవలం 785 వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువగా ఫామ్-6లే వచ్చాయి. కొత్తగా ఓటు కోసం 4,40,942 మంది దరఖాస్తు చేసుకున్నారు. చిరునామా లేదా ఇతర వివరాల మార్పు కోసం అందిన ఫామ్-8లు 2 లక్షల 81,443 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఫామ్-6,8లోనూ సగానికిపైగా హైదరాబాద్ క్యూర్‌లోనే ఉన్నాయి. కొన్ని రోజులుగా వివాదంగా మారిన ఫామ్-7లు రాష్ట్రవ్యాప్తంగా 27,555 మాత్రమే వచ్చినట్లు సీఈవో కార్యాలయం తెలిపింది.

హైదరాబాద్‌లోని గోషామహల్, ముషీరాబాద్ వంటి నియోజకవర్గాల్లో బీఎల్‌ఏలు బల్క్‌గా ఫామ్-7 దరఖాస్తులు సమర్పిస్తున్నట్లు రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు హైదరాబాద్ జిల్లాలో కేవలం 5,077 మాత్రమే ఫామ్-7లు వచ్చినట్లు సీఈవో కార్యాలయం పేర్కొంది. వాటిలో 4,802 అప్లికేషన్లు ఇంకా విచారణ దశలోనే ఉన్నాయని తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఫామ్-7తో పాటు అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లు 7,56,180 రాగా పరిష్కరించనవి కేవలం 41,776 మాత్రమే. మిగతా 7,14,401 దరఖాస్తులు ఇంకా విచారణ దశలోనే ఉన్నాయి. అభ్యంతరాలు, క్లెయిమ్ పరిష్కారానికి నవంబరు 5 వరకు గడువు ఉంది. మరోవైపు నోటీసుల ప్రక్రియ కొనసాగుతోంది. నవంబరు 11 వరకు నోటీసుల జారీ, హియరింగ్ ప్రక్రియ పూర్తి చేసి నవంబరు 9న తుది ఓటరు జాబితాను కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించనుంది.

## వచ్చే నెల నుంచి మరింత పెరగనున్న కరెంట్ బిల్లు

-మొదటిపేజీ తరువాయి

చేపట్టిన ఈఆర్‌సీ ఇందులో వ్యవసాయానికి సంబంధించిన రూ.2,214.99 కోట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచే వసూలు చేసుకోవాలని డిస్కంలకు తెలిపింది. మిగిలిన రూ.5,420.23 కోట్లను వ్యవసాయేతర కనెక్షన్ల వినియోగదారుల నుంచి వసూలు చేసుకోవచ్చని తెలిపింది. కొత్తగా రైతు డిస్కం ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో ఈ పిటిషన్లను కొంతకాలం పెండింగ్ పెట్టాలని ప్రభుత్వం ఈఆర్‌సీకి గత మార్చిలో విజ్ఞప్తి చేసింది. దాంతో వీటిపై ఉత్తర్వులు జారీ చేయకుండా ఈఆర్‌సీ ఆపేసింది. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా తాజాగా మళ్లీ ఈఆర్‌సీ ఆదేశాలు జారీ చేసింది.

**ట్రూ-అప్ ఛార్జీలు అంటే?**

కరెంట్ కొనుగోలుకు వాటికి మించి ఖర్చైనా, రెవెన్యూ రాబడి అంచనాల కంటే తక్కువ వచ్చినా దాని లోటును భర్తీ చేసుకునే ప్రక్రియలో వసూలు చేసుకునే సొమ్మునే ట్రూ-అప్ అని అంటారు. ఇలా 2022-23లో విద్యుత్ కొనుగోలుకు అదనంగా చేసిన ఖర్చును, 2023-24 రెవెన్యూ లోటును కలిపి తెలంగాణలో ట్రూ-అప్ ఛార్జీల పేరుతో డిస్కంలు వసూలు చేస్తాయి. ప్రతి ఆర్థిక సంవత్సరంలో డిస్కంలు ఎంత కరెంటును కొనాలి? వినియోగదారుల నుంచి ఎంత రెవెన్యూ (రాబడి) వస్తుందనే అంచనాలను తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి ప్రతి ఏడాది మార్చిలో ఆమోదించి తదుపరి ఉత్తర్వులను జారీ చేస్తుంది.

**ఉత్తర డిస్కంలో 26 నెలలు, దక్షిణ డిస్కంలో 29 నెలలు**

ట్రూ-అప్ ఛార్జీలను వచ్చే నెల నుంచి జారీ చేసే కరెంటు బిల్లుల నుంచే ప్రారంభించాలని డిస్కంలను ఈఆర్?సీ ఆదేశించింది. 2022-23, 2023-24లలో ప్రతి కనెక్షన్‌కు ఎన్ని యూనిట్లు వాడారనేది అంశాన్ని పరిగణలోకి తీసుకుని పరిశీలించి, మొదటి నెల (నవంబరు) బిల్లులో యూనిట్‌కు 30 పైసలు, ఆ తర్వాత నెల నుంచి 50 పైసల చొప్పున ట్రూ అప్? ఛార్జీలు వసూలు చేయాలని స్పష్టం చేసింది. ఎస్పీడీసీఎల్ సంస్థ(డిస్కం) పరిధిలోని వినియోగదారుల నుంచి వచ్చే 29 నెలలపాటు ఎన్?పీడీసీఎల్? పరిధిలో రాబోయే 26 నెలలపాటు ఈ ట్రూ అప్? ఛార్జీలు వసూలు చేయాలని సూచించింది. సాధారణ కరెంటు బిల్లుకు ఇది అదనపు వసూలు అయినందున వినియోగదారులపై మరింత ఆర్థికభారం పడనుంది. తెలంగాణలో ఉచిత విద్యుత్ విధానం అమలవుతున్న నేపథ్యంలో వ్యవసాయ కనెక్షన్ల వినియోగదారులపై నేరుగా ట్రూ-అప్ ఛార్జీలను విధించరు. వ్యవసాయ రంగానికి సంబంధించిన రూ.2,214.99 కోట్లను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్నే అడగాలని డిస్కంలకు ఈఆర్‌సీ స్పష్టం చేసింది.

**బిల్లులో ప్రత్యేకంగా చూపాల్సిందే**

ట్రూ-అప్ ఛార్జీ ఎంత వసూలు చేస్తున్నారనేది ప్రతినెలా జారీ చేసే కరెంటు బిల్లులో ప్రత్యేకంగా చూపాలని ఈఆర్?సీ చెప్పింది. అది ఏ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిందో నెలవారీ వినియోగ పరిమాణం, వర్తించిన యూనిట్ రేటును కూడా బిల్లులో స్పష్టంగా చూపాలని ఆదేశించింది. ఇతర ఛార్జీలతో ఈ ట్రూ-అప్‌ను కలపకూడదని ఈఆర్?సీ సూచించింది. 2022-23 విద్యుత్ కొనుగోలు అదనపు వ్యయం - రూ.5,186.29 కోట్లు 2023-24 రెవెన్యూలోటు - రూ.2,448.93 కోట్లు మొత్తం ట్రూ-అప్ - రూ.7,635.22 కోట్లు

## కరవు కోరల్లో మండలాలు

-మొదటిపేజీ తరువాయి

సేకరించి, నిబంధనల ప్రకారం కరవు మండలాలను గుర్తించాలని సూచించారు. నైరుతి రుతుపవనాల (జూన్-సెప్టెంబర్) వర్షపాతంతో పాటు 12 ప్రామాణికాంశాలను పరిగణనలోకి తీసుకుని అక్టోబర్ చివరి నాటికి నివేదికను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎల్ నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించినందున, దీనికి అవసరమైన సమగ్ర సమాచారంతో మరో నివేదికను సిద్ధం చేయాలని సీఎస్ ఆదేశించారు. కరవు పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. త్వరలో మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి, ప్రభావిత మండలాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించి, రాష్ట్రానికి తగిన ఆర్థిక సాయం అందించాలని కోరనుంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలంలో తెలంగాణలో 17 శాతం వర్షపాతం లోటు నమోదైంది. గతంలో సుమారు 235 మండలాల్లో కరవు పరిస్థితులు ఉండవచ్చని అంచనా వేయగా, తాజా అంచనాల్లో ప్రకారం ఆ సంఖ్య 320కి పెరిగింది.

## వివాహితపై కానిస్టేబుల్ అత్యాచారం..
## వీడియోలతో బెదిరించి రూ.1.30 లక్షలు వసూలు

**జయశంకర్ భూపాలపల్లి :** పదో తరగతి నాటి పరిచయాన్ని ఆసరాగా చేసుకొని ఓ వివాహితపై టీజీఎస్పీ కానిస్టేబుల్ అత్యాచారానికి పాల్పడ్డాడు. అంతేకాకుండా ఆ వీడియోలను రహస్యంగా చిత్రీకరించి బ్లాక్‌మెయిల్ చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి తన భర్తతో కలిసి కరీంనగర్‌లో నివసిస్తోంది. ఆమెకు పదో తరగతిలో పరిచయమైన ఉదయ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని టీజీఎస్పీ ఎనిమిదో బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. పాత పరిచయంతో ఆమెతో తరచూ ఫోన్‌లో మాట్లాడేవాడు. ఈ ఏడాది మార్చి 3న కరీంనగర్‌లో ఉదయ్ ఆమెపై అత్యాచారం చేశాడు. ఆ దృశ్యాలను రహస్యంగా చిత్రీకరించాడు. అనంతరం ఆ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పెడతానంటూ బెదిరిస్తూ పలుమార్లు లైంగికంగా వేధించాడు. అంతేకాకుండా వీడియోలను బయటపెడతానంటూ బెదిరించి ఈ ఏడాది ఆగస్టు 20, 21 తేదీల్లో తన నుంచి రూ.1.30 లక్షలు తీసుకున్నాడు. డబ్బులు పంపిన తర్వాత కూడా నిందితుడి నుంచి వేధింపులు ఆగలేదు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన శ్రీ సరస్వతీ టాలెంట్ హై స్కూల్, గద్వాల్ విద్యార్థులు




**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు శ్రీ సరస్వతీ టాలెంట్ హై స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ మాకం భీమపల్లి గారు తెలిపారు. ఈ నెల 04వ తేదీన జోగులాంబ గద్వాల్ జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి అరవింద్ అండర్-14 విభాగంలో 300 మీటర్ల పరుగు పందెంలో మరియు 7వ తరగతి విద్యార్థులు రోహిత్ నాయక్ అండర్-12 విభాగంలో 60, 200 మీటర్ల పరుగు పందెంలో, సేవా నాయక్ అండర్-10 విభాగంలో 60 మీటర్ల పరుగు పందెం పోటీలలో పాల్గొన్నారని తెలిపారు.
ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలలో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపికై, ఈ నెల 8, 9వ తేదీల్లో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.ప్రిన్సిపాల్ ఆర్ వెంకటయ్య గౌడ్ గారు, ఇంచార్జి కృష్ణారెడ్డి గారు, పి ఈ టి లు వేణు మరియు ఆనంద్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు.

# పట్టాభద్రులకు,సోదర సోదరీమణులకు మీ ఓటుని నమోదు చేసుకోండి



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సికె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 06**
మహబూబ్నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తున్నాయి కావున డిగ్రీ పాసైన వారందరూ విధిగా పేరు నమోదు చేసుకోవాలని పేరుపేరునా కోరుచున్నానులి.
1..అర్హత గల డిగ్రీ ఉత్తీర్ణులు మూడు సంవత్సరాల క్రితం పాస్ అయితే ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చును.
2..గతంలో ఓటు వేసిన వారు కూడా మరల ఓటును విధిగా నమోదు చేసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలి
3..బిఏ,బీకాం, బిఎస్సి, ఎంబిబిఎస్,దీఎమీా మొదలగు డిగ్రీలు గలవారు నవంబర్ ఆరవ తేదీ లోపు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని.
జరగబోయే పట్టా భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు వేసి సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరుచున్నాను.
మీ సంగెం శివకుమార్
కొత్తూరు మండల్ బి జె వై ఎమ్ జనరల్ సెక్రెటరీ

# షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనికి చేసిన అడిషనల్ కలెక్టర్

- రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన
- ప్రభుత్వ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు అడిషనల్ కలెక్టర్



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 06:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించిన ఆమె.. రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలపై రోగులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి పేషెంట్కు మెరుగైన వైద్యం, అవసరమైన సౌకర్యాలు అందేలా వైద్యులు, సిబ్బంది,ప్రత్యేకశ్రద్ధ,తీసుకోవాల ని సూచించారు. అనంతరం ప్రభుత్వ బాలికల పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి విద్యార్థినులతోముచ్చటించారు. విద్యార్థుల విద్యాభ్యాసం, పాఠశాలలో,అందుతున్న,సౌర్యాలపై,వివరాలు,అడిగితెలుసుకున్నారు .విద్యార్థులు విద్యతో పాటు,క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ తోపాటు మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, స్థానిక ఎమ్మార్వో నాగయ్య, అధికారులు పాల్గొన్నారు

# పెండింగ్ పనులను వేగవంతం చేయాలి

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- అన్ని పెండింగ్ పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశాలు
- పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, రోడ్లు--భవనాల శాఖ, మున్సిపల్ శాఖలకు సంబంధించిన పనుల పురోగతిపై సమీక్ష



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 06 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గంలో ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్లో ఉన్న పనుల స్థితిగతులపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, రోడ్లు--భవనాల శాఖ, మున్సిపల్ శాఖలకు సంబంధించిన పనుల పురోగతిపై అధికారులు సమగ్రంగా చర్చించారు. పెండింగ్లో ఉన్న పనులను జాప్యం చేయకుండా త్వరితగతిన ప్రారంభించాలని, కొనసాగుతున్న పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, జీవన్ సింగ్, ఏఈలు, రోడ్లు--భవనాల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్వప్నలత, ఏఈ రాజశేఖర్, షాద్నగర్ మున్సిపల్ కమిషనర్ సునీత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేష్, ఏఈ సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నార

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కుంభం.

## భువనగిరి నియోజకవర్గంలో 13 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 6.**భువనగిరి పట్టణంలోని రావి భద్రారెడ్డి గార్డెన్స్లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పట్టణం, మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా అర్హులైన కుటుంబాలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలో 13 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందే ప్రయోజనాలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు సౌకర్యం కలుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.
కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి-రవికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, ఆర్డీఓ కృష్ణారెడ్డి, భువనగిరి,ూాజా చైర్మన్ పక్కిర్ కొండల్ రెడ్డి, చందుపట్లూాజా చైర్మన్ జీలుగు సతీష్ పవన్,ూవీజ చైర్పర్సన్ శ్రీరేఖ-బాబురావు, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్పర్సన్ పోతంశెట్టి మంజుల-వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు,ూాజా డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ ఆరు.**దత్తాయపల్లిలో మార్నింగ్ వాక్ నిర్వహించిన ప్రభుత్వ విప్
తుర్కపల్లి: యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య శుక్రవారం మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గ్రామంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్, హౌసింగ్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన చర్యలను సమన్వయంతో చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిట్ట బాలకృష్ణ, ఎంపీడీవో లెంతల గీతారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రవికుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, పీఆర్ ఏఈ, హౌసింగ్ ఏఈ, విద్యుత్ ఏఈ, మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చలువ భాస్కర్రెడ్డి, గొప్ప లింగారెడ్డి,



గ్రామపంచాయతీ కార్యదర్శి మారగోని సాయికుమార్, జీపీ ఓ ఎండీ జాంగీర్, గ్రామపంచాయతీ కారోబార్ ఎరుకల స్వామిగౌడ్, హెచ్ఎం స్వరూపరాణి, గ్రామస్థాయి అధికారులు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న రైతు కాడే లస్మన్న కుటుంబాన్ని పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటాం
- కేసీఆర్ గారు రెండేళ్లలో ముఖ్యమంత్రి అవుతారు - రైతులను కాపాడుకుంటారు
- కేటీఆర్ గారు ప్రగాఢ సానుభూతిని తెలిపారు
- ప్రజా పాలన కాదు - ప్రజల ప్రాణాలతో ఆడుకునే పాలన
- రైతు చనిపోతే కేసీఆర్ ప్రభుత్వం రైతు భీమా అందించింది
- కాంగ్రెస్ ప్రభుత్వం దాని ఇష్టల్మెంట్ కూడా కట్టలేదు



**సికె. న్యూస్ అదిలాబాద్:**తలమడుగు మండల కేంద్రానికి చెందిన రైతు కాడే లస్మన్న పంట దిగుబడి రాదన్న దిగులుతో ఆత్మహత్య చేసుకున్న సందర్భంగా వారి విషయాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు ట్విట్టర్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కేటీఆర్ గారు రైతు కుటుంబాన్ని కలిసి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించాలని సూచించారు. మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రైతు కాడే లస్మన్న కుటుంబాన్ని పరామర్శించి బీఆర్ఎస్ పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని ఆధర్యపడొద్దని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు మరణాలు జరగకుండా ఉండేందుకు ఆనాటి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతుబంధు పథకం అమలుచేసి ప్రమాదవశాత్తు రైతు మరణిస్తే రైతు కుటుంబానికి అండగా రూ. 5 లక్షల రైతుభీమ పథకం అమలుచేసి రైతు కుటుంబాలకు అండగా నిలబడ్డారన్నారు. మళ్ళీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సకాలంలో రైతుబంధు అందించకపోవడం, యూరియా కొరత వలన రైతులు మళ్ళీ తీవ్ర ఇబ్బందులు పడి అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రైతులు ధైర్యంగా ఉండాలని మళ్ళీ 2 సంవత్సరాల్లో కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అవుతారని రైతులను కచ్చితంగా కాపాడుకుంటారని అన్నారు. ప్రభుత్వం రైతుభీమ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సిబ్బందికి ఘన సన్మానం









**సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు । అక్టోబర్ 6:** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా సంకల్ప కార్యక్రమంలో భాగంగా వలిగొండ మండలం సంఘం గ్రామంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని నాలుగు అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తానేష్ గౌడ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంతో పాటు చిన్నారులు, తల్లులకు పౌష్టికాహారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణలో అంగన్వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సేవా సంకల్ప కార్యక్రమాల్లో భాగంగా అంగన్వాడీ సిబ్బందిని సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గంగాపురం నరేష్, గంగాపురం శ్రీను, గంగాపురం భాస్కర్, బండ్యాల మహేష్, మెడగోని వీరేశం తదితరులు పాల్గొన్నారు.



**సికె.న్యూస్. ఇచ్చోడ:**ఆదిలాబాద్ డీసీసీ ఫ్రంటల్ ఆర్గనైజేషన్ ఇంచార్జిగా డేరా కృష్ణ రెడ్డి నియమితులైన సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ ఫ్రంటల్ ఆర్గనైజేషన్లను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్,ఆదిలాబాద్ ఆత్మ చైర్మన్ గిమ్మ సంతోష్,టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్,మాజీ బోథ్ అసెంబ్లీ అధికార ప్రతినిధి యండి సద్దాం,రహిమొద్దీన్,సంజీవ్,అశోక్,తదితరులు ఉన్నారు

## ‘ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ’



**సి కె న్యూస్ ప్రతినిధి ఇల్లందు.** టేకులపల్లి మండలం కొప్పురాయి వీరాా స్కూల్ లో పిల్లలకు దేవవరపు వెంకటేశ్వర్లు, సుజాత దంపతులు విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం కొప్పు రాయి స్కూల్ పిల్లలకు బ్యాగులు నోట్ బుక్స్ మరియు బూట్లు, విరాళంగా ఇస్తుంటారు. తాను పుట్టి పెరిగింది చదువుకుంది కూడా కొప్పురాయి స్కూల్లోనే అలాగే తన తండ్రి దేవవరపు సీతారామయ్య పంతులు కూడా కొప్పురాయి స్కూల్ లోనే ఎంతోమంది పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పారు. పుట్టిన ఊరుని కన్న తల్లిదండ్రులని ఎప్పటికీ మరవకూడదని తన తల్లిదండ్రుల విగ్రహాలను స్కూల్లో ఏర్పాటు చేయడం నాకు ఎంతో గర్వంగా ఉంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ ఎం భూక్య సుమన్, కుంజ సీతరాములు అలాగే గ్రామస్తులు బొప్పన వెంకట సుబ్బారావు, ఈసాల రవిదొర మరియు ప్రీ ప్రైమరీ టీచర్ సుప్రియ అంజలి పాల్గొన్నారు.

## పరిపాలన చేతకాక కలెక్టరేట్ల ముందు ధర్నాలు

- రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.. లేకుంటే ప్రజా ఉద్యమాలు చేపడతాం
- షాద్‌నగర్ నియోజకవర్గ ధార్మిక సెల్ కన్వీనర్ పసుల నరసింహ యాదవ్



**సి కే న్యూస్ షాద్ నగర్ :అక్టోబర్ 6:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంతకాలం గడిచినా ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమైందని షాద్‌నగర్ నియోజకవర్గ ధార్మిక సెల్ కన్వీనర్ పసుల నరసింహ యాదవ్ విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు, రైతులు కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు, ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడటం ప్రభుత్వ పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమన్నారు.రైతుల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. పంటలు కీలక దశలో ఉన్న సమయంలో సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులు నీటి కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పాలమూరు ప్రాంతంలో జూరాల ఆయకట్టు రైతులు సాగునీటి కోసం ఆందోళనలు చేయాల్సి రావడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.రైతుల పొలాలకు సమయానికి సాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. నీటి లభ్యత, ప్రాజెక్టుల నిర్వహణ, కాలువల్లో నీటి ప్రవాహంపై అధికారులు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని కోరారు. కాలువల్లో పూడిక, కలుపు, ఇతర అడ్డంకుల కారణంగా చివరి ఆయకట్టు రైతులకు నీరు అందని పరిస్థితులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పంటలు ఎండిపోతున్న సమయంలో రాజకీయ ప్రకటనలతో సమస్య పరిష్కారం కాదని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటల పరిస్థితిని అంచనా వేయాలని అన్నారు. పంట నష్టపోయిన రైతులను గుర్తించి పారదర్శకంగా పంట నష్టం సర్వే నిర్వహించి, అర్హులైన రైతులకు తగిన సహాయం అందించాలని కోరారు.సాగునీటితో పాటు వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తున్నారని, చివరి దశలో నీరు, విద్యుత్ అందక పంటలు దెబ్బతింటే రైతు కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

“రైతు కన్నీరు పెట్టకుండా చూడటం ప్రభుత్వ ప్రథమ బాధ్యత. కలెక్టరేట్ల ముందు రైతులు, ప్రజలు ధర్నాలు చేసే పరిస్థితి రాకుండా ప్రభుత్వం సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలి. పంటలకు అవసరమైన నీటిని వెంటనే అందించి రైతులను ఆదుకోవాలి. లేనిపక్షంలో రైతుల పక్షాన మరింత బలమైన ప్రజా ఉద్యమాలు చేపడతాం” అని పసుల నరసింహ హెచ్చరించారు.

## ఎం ఎస్ ఎఫ్ జాతీయ సదస్సుకు చలో హైదరాబాద్ - మధిర నుండి భారీగా తరలిన విద్యార్థులు........




**మధిర అక్టోబర్ 6(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర లో పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ పిలుపు మేరకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతున్న మీాఖీ (మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్) జాతీయ సదస్సును మధిర మండలం నుండి విద్యార్థులు భారీగా తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీ౯ాా, మీాా ప్రధాన కార్యదర్శి మోహనరావు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ, మేష పోగు ఇర్మియ మాదిగ,మండల ఇంచార్జ్ పార్శపు ఏనూక మాదిగ కో ఇన్చార్జ్ రాయవరపు దేవదాస్ మాదిగ, రాయబారపు పుల్లారావు మాదిగ, ఎస్.కె రంజాన్ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి దోర్నాల ఆంజనేయులు మాదిగ, పగిడిపల్లి కాశీ రావు మాదిగ ,వివిధ గ్రామాల నుండి మీాఖీ విద్యార్థులు, నాయకులు, యువకులు ఈ కార్యక్రమంలో వీ౯ాా నాయకులు, మీాఖీ విద్యార్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించిన ఏసీఎంవో, ఏటీడీవో



**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు అక్టోబర్ 06 2026:** ఏన్కూరు మండల పరిధిలోని మూలపోచారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏసీఎంవో) ఎల్. రాములు, వైరా గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారి (ఏటీడీవో) పి. రమేష్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కొనసాగుతున్న విద్యా, బోధనా కార్యక్రమాలను పరిశీలించి సమీక్షించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షల తీరును పరిశీలించిన అధికారులు, పరీక్షల నిర్వహణ, మూల్యాంకన విధానం, విద్యార్థుల అభ్యసన స్థాయిని సమీక్షించారు. ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ‘ఉద్దీపకము-3’ కార్యక్రమం అమలు తీరును పరిశీలించి, విద్యార్థుల సామర్థ్యాలు, ప్రగతిని అంచనా వేశారు. అనంతరం పాఠశాలలోని వివిధ విద్యా, పరిపాలనా రికార్డులను పరిశీలించి, వాటి నిర్వహణపై పలు సూచనలు చేశారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా బోధన చేపట్టాలని సూచించారు.

అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, అభ్యసన స్థాయిలు, పరీక్షల ఫలితాలు తదితర అంశాలపై చర్చించారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు నూతన బోధనా పద్ధతులను అనుసరించాలని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

అలాగే విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన మెనూను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు అందించిన సూచనలు, సలహాలను పాటిస్తూ పాఠశాల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌సీఆర్‌పీ బి. బాల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగరాజు, డిప్యూటీ వార్డెన్ డి.ఎస్. నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు బి. శోభన్ నాయక్, బి. సక్రాం, కే. శ్యామల, పాయం శ్రీనివాస్, ఎం. చందర్‌రావు, డి. వెంకటరమణ, బి. వసంతదేవి, బి. రవి, బి. సింగ్య, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మధిర ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసరావు సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర..

**సి కే న్యూస్ :** మధిర నియోజకవర్గంలో మొదలైన ఏరివేత, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులపై వేటు పడాల్సిందే ఆర్డబ్ల్యూఎస్ ఇఇజు శ్రీనివాసరావును సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ దివాకర ఉత్తర్వులు జారీ చేశారు. ఎర్రుపాలెం లో ఎన్టీఆర్ కాలనీ ప్రజలకి అనేక రోజులుగా తాగునీరు అందించకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఆదివారం ఎర్రుపాలెం మండలానికి వచ్చిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి ఫిర్యాదు చేశారు .దీనికి స్పందించిన ఆయన వెంటనే అధికారులు పిలిచి విచారణ చేయించారు. అనంతరం కలెక్టర్ సంబంధిత డిఈ ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## మధిర పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ఆకస్మిక పర్యటన





**22వ వార్డులో క్షేత్రస్థాయిలో సమస్యల పరిశీలన**

**మధిర అక్టోబర్ 6(సికె న్యూస్)ప్రతినిధి.**

మధిర లో సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశం

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడాలని అధికారులకు హెచ్చరిక.

యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశం.

మధిర మధిర మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత మంగళవారం విస్తృతంగా పర్యటించారు. వార్డులో నెలకొన్న స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఆమె ఈ పర్యటన చేపట్టారు. చైర్‌పర్సన్ వెంట మున్సిపల్ కమిషనర్ కె.శామ్యూల్ పాల్,మున్సిపాలిటీకి చెందిన వివిధ శాఖల అధికారులు ఉన్నారు. పర్యటనలో భాగంగా వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్య, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై ఆ వార్డు కౌన్సిలర్ దారా నాగార్జునను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ ఏరియాలో నల్లాల ద్వారా తాగునీరు రావడం లేదని గుర్తించి, వెంటనే స్పందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, దెబ్బతిన్న డ్రైనేజీలలో పూడికతీత పనులను తక్షణమే చేపట్టాలని, దోమల బెడద నివారణకు వీధుల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ మరియు దోమల మందు పిచికారీ చేయాలని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆటంకం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని సహించేది లేదని హెచ్చరించారు. ఎక్కడెక్కడ లైట్లు వెలగడం లేదో గుర్తించి, వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. మున్సిపాలిటీలో ఏ సమస్య అయినా యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి నిర్దేశిత గడువులోగా సమస్యను పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ పర్యాటనలో మున్సిపల్ వివిధ శాఖల అధికారులు, డివిజన్ అధ్యక్షులు రామకృష్ణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ సర్టిఫికెట్ల తో ఉద్యోగం పొందిన మధిర ప్రభుత్వ జూనియర్ కాలేజీ లెక్చరర్ ప్రభుత్వ సర్వీస్ నుంచి తొలగింపు

**ఆర్జేడీ కార్యాలయం నుంచిఉత్తర్వులు**

**మధిర అక్టోబర్ 6(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ గంటా కృష్ణ నకిలీ సర్టిఫికెట్లులి సమర్పించినట్లు గుర్తించిన టాస్కోర్స్ బృందం బీహార్ రాష్ట్రంలోని బోధ్ గయా లో వున్న మగధ యూనివర్సిటీలోలి పీజీ చేసినట్లు గంటా కృష్ణ లిసర్టిఫికెట్ సమర్పించగా విచారణలో ఆయన అక్కడ పిజి చేయనట్లు తేలింది ఈ మేరకు ఉద్యోగం నుంచి పూర్తిగా తొలగించగా.. కేసులు కూడా నమోదు చేసినట్లు తెలిసింది ఇతని తో పాటు వైరా , పిన పాక , అశ్వరావు పేట జూనియర్ కాలేజీలో పనిచేసే మరో ముగ్గురినిలికూడా నకిలీ సర్టిఫికెట్ల సమర్పించడంతో వారిని తొలగించారు

# కుంటలో పడి యువకుడు మృతి,

**అక్టోబర్ 06 సీ కే న్యూస్ చేగుంట (నార్సింగి)**



నార్సింగి పట్టణ పరిధిలోని గల, పెద్ద తండా కు చెందిన మాలోత్ నవీన్ (23), మంగళవారం గొర్రెలను మేపుకుంటూ మధ్యాహ్నం ఖాసులాపూర్ పరిధిలోని లింగారెడ్డి కుంట వద్దకు చేరుకున్నాడు. గొర్రెలను కుంటలో కడిగే క్రమంలో ప్రమాదవశాత్తు నవీన్ నీటిలో మునిగి మృతి చెందాడు. నవీన్ మృతితో పెద్ద తండా లో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఏఎస్ఐ ఖాజా మిస్బాహ్ ఉద్దీన్ తెలిపారు.

## కోడలే కూతురైంది.. లీగల్‌గా దోచేశారు

- రెవిన్యూ కార్యాలయంలో పత్రాల గారడీ
- బ్యాంకు నిధులు, పెన్షన్‌పై కన్ను
- పోలీసులు, తహసీల్దార్‌కు బాధితుల మొర



mee seva
మీ సేవ
TSGGDJ 96322138
GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT
Application No PAMCO22601969195
Date : 02/03/2026

కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రము

(As per Memo No 31346/Ser.II/2/2010-Revenue Department-dated : 25.10.2010)

| నెం. | కుటుంబ సభ్యుల పేరు | సంబంధంవరు | వయస్సు (సంవత్సరాలు) | వివాహ స్థితి |
|---|---|---|---|---|
| 1. | ARDALA VAMSAI | Daughter | 71 | Married |
| 2. | KANAPARTHY RAMA DEVI | Daughter | 60 | Married |
| 3. | NALLAGATLA VENKATA SATYA PRASAD | Son | 58 | Married |
| 4. | NALLAGATLA TRIVENI | Daughter | 42 | Un-Married |
| 5. | LATE NALLAGATLA VENKATA RAMANA | Son | 53 | Married |
| 6. | LATE NALLAGATLA VENKATA KRISHNA PRASAD | Son | 56 | Married |
| 7. | LATE NALLAGATLA ANASUYA | Wife | 86 | Married |

ఈ పత్రం జారీ చేసిన అధికారి
NALLAGATLA VENKATA SATYA PRASAD
3-59, DIDUGUPADU, Didugupadu గ్రామము
Machhira మండలం

Certified By
Name : RALLABANDI RAMBABU
Designation : TAHSILDAR
Mandal : Madhira

Note: This is Digitally Signed Certificate, does not require physical signature. And this certificate can be verified at http://www.tg.meeseva.gov.in/ by furnishing the application number mentioned in the Certificate.

**మధిరఅక్టోబర్ 6(సికె న్యూస్)ప్రతినిధి.** మధిరలో జీవితాంతం విద్యాబుద్ధులు నేర్పిన ఓ విశ్రాంత ఉపాధ్యాయుడి మరణం తర్వాత, ఆయన కుటుంబంలో అక్రమాల చిచ్చు రేగింది. అధికార యంత్రాంగం నిబంధనలను తుంగలో తొక్కి జారీ చేసిన ఒక ధ్రువీకరణ పత్రం.. అసలైన వారసుల కడుపుకోతకు కారణమైంది. ఖమ్మం జిల్లా మధిర మండలం జిలుగుమాడు గ్రామానికి చెందిన విశ్రాంత హిందీ పండిట్ దివంగత నల్లగట్ల సీతారామయ్య ‘లీగల్ హెయిర్ సర్టిఫికెట్’ (వారసత్వ ధ్రువీకరణ పత్రం) జారీ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది.

లి కోడల్ని కూతురిగా మార్చేశారు

సీతారామయ్య ఇటీవల కన్నుమూయగా, ఆయన రెండో కోడలు నల్లగట్ల త్రివేణి (దివంగత నల్లగట్ల వెంకట రమణ భార్య)ని ఏకంగా ఆయన సొంత కుమార్తెగా చూపిస్తూ రెవెన్యూ అధికారులు ధ్రువీకరణ పత్రం జారీ చేయడం విస్మయానికి గురిచేస్తోంది. క్షేత్రస్థాయి విచారణ, కుటుంబ రికార్డులను కనీసం పరిశీలించకుండానే కోడలిని కూతురిగా ఎలా నమోదు చేశారంటూ మృతుడి అసలైన కుమారుడు, కుమార్తెలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

లి లక్ష్యం.. బ్యాంకు ఖాతాలు, పెన్షన్ సొమ్ము

ఈ అక్రమ సర్టిఫికెట్ వెనుక పక్కా ఆర్థిక ప్రణాళిక దాగి ఉందని బాధితులు ఆరోపిస్తున్నారు. సీతారామయ్య బ్యాంకు ఖాతాలో దాచుకున్న సొమ్మును కాజేసేందుకు, ఆయన గతంలో పనిచేసిన పాఠశాల నుంచి అందాల్సిన వారసత్వ ఫ్యామిలీ పెన్షన్‌ను చేజిక్కించుకునేందుకే ఈ తప్పుడు పత్రాలను సృష్టించారని మండిపడుతున్నారు. వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేయకుండానే సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు (హెచ్ఎం) సైతం దరఖాస్తును పై అధికారులకు ఫార్వర్డ్ చేయడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

లి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి..

తప్పుడు వివరాలు సమర్పించి సర్టిఫికెట్ పొందిన నల్లగట్ల త్రివేణితో పాటు, ఈ కుట్రలో కీలక పాత్ర పోషించినట్లుగా చెబుతున్న ఆమె కుమారుడు సాయి ప్రణీత్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి పెద్ద కుమారుడు, కుమార్తెలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మధిర తహసీల్దార్ కార్యాలయంతో పాటు స్థానిక పోలీసు స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తక్షణమే సంబంధిత బ్యాంకు లావాదేవీలు, పెన్షన్ ప్రక్రియను నిలిపివేసి.. రెవెన్యూ, పాఠశాల, బ్యాంకు రికార్డులను సమగ్రంగా పరిశీలించి తమకు న్యాయం చేయాలని నిష్పక్షపాత విచారణ కోరుతున్నారు.

## బయటకు వెళ్లిన వ్యక్తి,తిరిగి ఇంటికి రాలేదు,



**అక్టోబర్ 06 సీ కే న్యూస్ చేగుంట:** సోమవారం తేదీ 5. నాడు మధ్యాహ్నం (2),గంటల సమయంలో వడియారం గ్రామానికి చెందిన, రాజీపేట రమేష్ తండ్రి పెంటయ్య వయసు 54 సం.లు, కులం ముదిరాజ్, వృత్తి సెంట్రింగ్ పని ప్రతిరోజు లాగే తన ఇంట్లో నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది, ఇట్టి విషయంలో అతని,కుమారుడు రాజీపేట శ్రీకర్ మంగళవారం చేగుంట పిఎస్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు,

## నూతన కూరగాయలు మార్కెట్ ను సందర్శించిన ఎమ్మెల్యే.



**సి కె న్యూస్ ప్రతినిధి ఇల్లందు.**ఇల్లందు కురగాయల మార్కెట్ ప్రాంగణాన్ని సందర్శించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.వ్యాపారుల వద్దకు వెళ్ళి వారు ఎదురుకొంటున్న సమస్యలు, స్వయంగా తెలుసుకున్నారు.వ్యాపార లాభాలపై ఎమ్మెల్యే .మార్కెట్ లో నెలకొని ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కార చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు .నూతనంగా ఏర్పాటైన మార్కెట్ కార్యవర్గం సభ్యులను శాలువతో సత్కరించిన శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే.

## పేదింటి ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణలక్ష్మి కొండంత అండ

- **చింతకాని మండలంలో 17 మందికి రూ.1,00,116 చొప్పున చెక్కుల పంపిణీ**
- **మరో 100 దరఖాస్తులు పరిశీలనలో.. త్వరలో లబ్ధిదారులకు చెక్కులు**





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని, అక్టోబర్ 6:**
పేదింటి ఆడబిడ్డల వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి పథకం ఎంతో అండగా నిలుస్తోందని తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే పేద కుటుంబాలకు ఈ పథకం గొప్ప ఊరట కలిగిస్తోందని పేర్కొన్నారు.మంగళవారం చింతకాని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామానికి చెందిన గ్రీష్మ, ప్రసన్నలకు కళ్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన రూ.1,00,116 చొప్పున చెక్కులను సర్పంచ్ వీరబాబు లబ్ధిదారులకు అందజేశారు.

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

ఈ సందర్భంగా సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ.. ఆడపిల్లల వివాహ సమయంలో పేద కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కళ్యాణలక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతోందన్నారుపేద కుటుంబాలు ఆత్మగౌరవంతో తమ ఆడబిడ్డల వివాహాలను నిర్వహించుకునేలా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు

మరో 100 దరఖాస్తులు పరిశీలనలో

చింతకాని మండలంలోని 26 గ్రామ పంచాయతీల పరిధిలో మొదటి విడతగా ఎస్సీ వర్గానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు.ప్రస్తుతం మరో 100 దరఖాస్తులు ప్రాసెసింగ్ దశలో ఉన్నాయని, ప్రక్రియను త్వరగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తామని వెల్లడించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అధికారులు, ప్రజాప్రతినిధుల పాల్గొనడం కార్యక్రమంలో ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, ఎమ్మార్వో కరుణశ్రీ, మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, ఆత్మ కమిటీ జిల్లా సభ్యుడు కొప్పుల గోవిందరావు, ఏఎంసీ డైరెక్టర్లు బందెల నాగార్జున, ఎస్కే కాసిం, సట్టు వెంకటేశ్వర్లు, నాగులవంచ సహకార సంఘం అధ్యక్షుడు నల్లమోతు శేషగిరి, ఆర్ఐ ఏకవీర, సర్పంచులు జడ ప్రమీల, పరస రామచంద్రరావు, మొగిలి కృష్ణయ్య, ఏపూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హై కేర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ జంగా నవీన్ రెడ్డి మనీషా రెడ్డి పెళ్లిరోజు వేడుకలు

**మధిర అక్టోబర్ 6(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర ఐ కేర్ హాస్పిటల్ నందు మధిర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మరియు సభ్యులు అందరూ కలిసి హైకేర్ హాస్పటల్ జంగా నవీన్ రెడ్డి మనీషా పెళ్లిరోజు సందర్భంగా వారిని కలిసి పుష్పగుచ్ఛం మరియు శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది

ఈ సందర్భంగా ప్రముఖ ఉపాధ్యాయులు బూస కోటేశ్వరరావు విశ్రాంత ఉపాధ్యాయులు లింగంపల్లి అప్పారావు లెక్చరర్ ఆల ప్రసాద్ మాట్లాడుతూ మధిరలో కార్పొరేట్ హాస్పటల్ స్థాయి సకల సౌకర్యాలతో అతి తక్కువ తక్కువ ఖర్చుతో అధునాతన చికిత్సలు చేస్తూ అందరి అభిమానాలు చూరగొన్న జంగా నవీన్ రెడ్డి కి ఐ కేర్ హాస్పిటల్ ఎండి ప్రవీణ్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారు ఇటువంటి పెళ్లి రోజులు నిండు నూరేళ్లు జరుపుకోవాలని వారు మధిర ప్రాంత పేద ప్రజలకు సేవలు అందిస్తూ కలకాలం వారి సేవలు కోన సాగాలని కోరుకుంటూ ఆకాంక్షించారులి

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు జంగా శ్రీనివాస్ రెడ్డి మహంకాళి శ్రీనివాసరావుఇన్ స్టైల్ రాము గొల్లపల్లి శ్రీనివాస్ చారి యరమల కోటిరెడ్డి షేక్ జానీ శాఖమూడి బ్రహ్మయ్య కొత్తూరు నరసింహారావు కొల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు










**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం

ప్రొద్దుటూరు గ్రామంలో

శ్రీ అయ్యప్ప అన్నదాన సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఇప్పుడు శ్రీ అయ్యప్ప స్వామి మాల ధారణ వేసుకున్న స్వాములకు ప్రొద్దుటూరు గ్రామంలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి మందిరం (శ్రీ శబరి కళ్యాణ మండపం) వద్ద శ్రీ అయ్యప్ప స్వాములకు ది 8 -10 -2026 నుండి 18- 11- 2026 వరకు అనగా 45 రోజులు ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చాలా ఘనంగా ఏర్పాటు చేయడమైనది మీలో ఎవరైనా దాతలు మీ పేరు మీద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేయదలుచుకున్న వారు ముందుగా కమిటీ వారిని సంప్రదించి మీ పేర్లు నమోదు చేసుకోగలరు కావున శ్రీ అయ్యప్ప స్వామి మాల ధారణ వేసుకున్న స్వాములు ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము

స్వామియే శరణమయ్యప్ప

మీ

శ్రీ అయ్యప్ప అన్నదాన

సేవా సమితి ప్రొద్దుటూరు 9000 330976

## ఇల్లందు మార్కెట్ కమిటి పాలకవర్గం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే.

**సి కే న్యూస్ ప్రతినిధి ఇల్లందు.**చైర్మెన్ బానోత్ రాంబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాలకవర్గం సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హజరు.2025-26 మార్కెట్ ఆదాయ వ్యయలపై పాలకవర్గం సమీక్ష.మార్కెట్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పై ఎమ్మెల్యే ఆరా తీశారు.ఇల్లందు మార్కెట్ కమిటి కార్యాలయం నందు చైర్మెన్ బానోత్ రాంబాబు అధ్యక్షతన పాలకవర్గం సమీక్ష సమావేశంలో భాగంగా.పాలకవర్గం సమావేశంలో భాగంగా 2025-2026 మార్కెట్ ఆదాయ వ్యయాలపై సమీక్ష నిర్వహించారు.మార్కెట్ పరిధిలో టేకులపల్లి సబ్ యార్డ్, మార్కెట్ కార్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, మార్కెట్ పరిధిలో ని కామేపల్లి మండలంలో నూతన సబ్ యార్డ్ ఏర్పాటు కై సాధ్యసాధ్యాలపై సమిక్షించారు.ఈ సమావేశంలో పాలకరవ్గం వైస్ చైర్మెన్ బిజ్జా వెంకటేశ్వర్లు,సొసైటి చైర్మెన్ మెట్ల రామక్రిష్ణ,పాలకవర్గం



సభ్యులు కుంజా వసంతరావు,జారే సమ్మక్క, బొల్లి రాజు, గుగులోత్ గబ్రూ, మాళోత్ బావుసింగ్, భుక్యా శివలాల్ నాయక్,బానోత్ జింకు, ఊకే బుచ్చయ్య,జిగట వెంకన్న,మార్కెట్ జె.ఎం.ఎస్.పిక్లా నాయక్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపల్లి ఘటనపై అర్టీసీ అధికారుల ఆరా



- **బస్సు బ్రేక్ ఫెయిల్యూర్‌తోనే ప్రమాదం**
- **లక్ష్మీపల్లి ఘటనాస్థలాన్ని పరిశీలించిన కొల్లాపూర్ డీఎం నీలమణి, ఎస్టీఐ రత్నమ్మ**

**సికె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి** చిన్నంబావి మండల కేంద్రంలోని లక్ష్మీపల్లి స్టేజీ వద్ద ఈ నెల 4న జరిగిన బస్సు ప్రమాద ఘటనాస్థలాన్ని కొల్లాపూర్ డీఎం నీలమణి, ఎస్టీఐ రత్నమ్మ మంగళవారం పరిశీలించారు. ఘటన జరిగిన రోజు రత్నమ్మ సెలవులో ఉండటంతో మంగళవారం ప్రమాద స్థలాన్ని సందర్శించి వివరాలను గ్రామస్తులు, స్థానికుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సును, రోడ్డుపై ఉన్న బ్రేక్ ఆనవాళ్లను అధికారులు పరిశీలించారు. బస్సుకు ఎడమవైపు మాత్రమే బ్రేక్ పనిచేసిందని, కుడివైపు బ్రేక్ పడకపోవడంతోనే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో నిర్ధారణకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మృతురాలు సుజాతమ్మ కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకులతో అధికారులు మాట్లాడారు. బస్సు బ్రేక్ వైఫల్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని డీఎం నీలమణి తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఆర్టీసీ సంస్థకు పరిహారం కోసం క్లెయిమ్ చేసుకోవాలని, నిబంధనల ప్రకారం పరిహారం అందేలా తాము కూడా ప్రభుత్వ పరంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రహదారిపై చెట్ల తొలగింపు ప్రమాద స్థలానికి సమీపంలో రోడ్డుకు అడ్డంగా ఉన్న కంపతార, చెట్లను అదే గ్రామానికి చెందిన బి. వెంకటేశ్వరరెడ్డి తన సొంత ఖర్చులతో జేసీబీ సహాయంతో తొలగించారు. రహదారిపై వాహనదారులకు ఇబ్బంది కలిగించే చెట్లు, కంపతార తొలగించడంతో ప్రమాదాల నివారణకు కొంత మేరకు అవకాశం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకుడు ఎం. శేఖర్‌రెడ్డి, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 17 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల కేంద్రమైన చింతకాని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ కరుణశ్రీ అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్‌చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిపార్సుతొ మంజూరైనా చెక్కులను 17 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఇటీవల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయపరంగా కోర్టులో సవాల్ చేసి విజయం సాధించడంతో పేదలకు అందాల్సిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ తిరిగి కొనసాగుతోందని ,ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని. ఈ పథకాల ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం పేద కుటుంబాలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు.రానున్న కాలంలో పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. భారత మాజీ ప్రధాని స్వర్గియ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలో కుటుంబంలో ఒకరు మరణిస్తే రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించే కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు, తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి చుంచు శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ జిల్లా కమిటి మెంబర్ కొప్పుల గోవిందరావు, మత్కేపల్లి ఏఎంసీ డైరెక్టర్లు బందెల నాగార్జున, ఎస్కే కాసిం, ఆత్మ కమిటీ డైరెక్టర్ సట్టు వెంకటేశ్వరలు, నాగులవంచ సహకార సంఘము అధ్యక్షులు నల్లమోతు శేషగిరి, ఆర్ఐ ఏకవీర , గ్రామ సర్పంచులు జడ ప్రమీల, పరస రామచంద్రరావు, చేపలమడుగు వీరబాబు, మొగిలి కృష్ణయ్య, ఏపూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.



**సి కె న్యూస్ ప్రతినిధి ఇల్లందు.**టేకులపల్లి జూనియర్ కళాశాలను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కళాశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, వారి చదువు, విద్యా సౌకర్యాలు మరియు కళాశాలలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.విద్యార్థుల విద్యాభివృద్ధి మెరుగైన విద్యా వాతావరణం కోసం నిరంతర కృషి చేస్తాం అన్నారు.

## సంపాదకీయం

## ఇరకాటంలో ఇస్లామాబాద్

పదకొండేళ్లుగా పాకిస్తాన్ ఒకే ప్రశ్నను తప్పించుకుంటూ వచ్చింది: సౌదీ అరేబియా కోసం యుద్ధం చేస్తుందా? 2015 ఏప్రిల్‌లో పాక్ పార్లమెంటు ఏకగ్రీవంగా యెమెన్ విషయంలో తటస్థ వైఖరిని ఎంచుకుంటూనే, సౌదీ భూభాగానికి లేదా పవిత్ర స్థలాలకు ముప్పు వస్తే మద్దతిస్తామని ప్రకటించింది. ఆ సూత్రం ఇంతకాలం నిలబడిందంటే, ఎవరూ దాన్ని పరీక్షించకపోవడమే కారణం. ఇప్పుడు ఆ పరీక్ష మొదలైంది. ఈలోగా పాకిస్తాన్ రెండు రక్షణ ఒప్పందాలు కుదుర్చుకుంది. 2025 సెప్టెంబర్‌లో సౌదీతో కుదిరిన వ్యూహాత్మక పరస్పర రక్షణ ఒప్పందం, ఏ ఒక్క దేశంపై జరిగే దాడినైనా రెండు దేశాలపైనా దాడిగా పరిగణిస్తుంది. ఈ ఏడాది ఆగస్టు 7న టర్కీతో కలిసి సంతకం చేసిన 'మక్కా సంయుక్త రక్షణ ఒప్పందం' ఇదే సూత్రాన్ని మూడు దేశాలకు విస్తరించింది. మరోవైపు, 2022 నాటి యెమెన్ కాల్పుల విరమణ జులైలో కుప్పకూలింది. సౌదీపై నౌకా దిగ్బంధాన్ని ప్రకటించిన హూతీలు, ఆ దేశ ట్యాంకర్లపై, చమురు కేంద్రాలపై దాడులు చేశారు. ఈ పరిణామాలపై ఇస్లామాబాద్ స్పందన ఇప్పటివరకూ ఆచితూచి సాగింది. సెప్టెంబర్ 10న హూతీలపై సైనిక చర్య ప్రస్తావనే లేదని విదేశాంగ శాఖ చెప్పగా, వారం తర్వాత సైన్యం ప్రతినిధి దౌత్యపరంగానే కాక "భౌతికంగా" కూడా రియాద్ పక్షాన నిలుస్తామన్నారు. అక్టోబర్ 2న కార్ప్స్ కమాండర్లు మక్కా ఒప్పందాన్ని సమర్థిస్తూ హూతీ దాడులను ఖండించారు. ఆ తర్వాత పరిణామాలు మరింత వేగంగా సాగాయి. అక్టోబర్ 5న రియాద్‌లో అత్యవసరంగా సమావేశమైన మక్కా కూటమి వ్యూహాత్మక రాజకీయ, రక్షణ కమిటీ, సామూహిక రక్షణ చర్యలను అమల్లోకి తెచ్చేందుకు, ముందే అంగీకరించిన బలగాలను, సైనిక సామర్థ్యాలను సౌదీకి త్వరగా తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఈ చర్యలు ఆమోదిత ఏర్పాట్లకు, ప్రతి సభ్యదేశపు జాతీయ చట్టాలకు లోబడే ఉంటాయని ప్రకటన పేర్కొంది. పాక్‌కు చెందిన రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ నౌమాన్ మహమూద్‌ను కూటమి తొలి ప్రధాన కార్యదర్శిగా మూడేళ్లకు నియమించారు.

ఇది పాక్‌కు నిజంగానే ఇరకాటమైన పరిస్థితి, ఎందుకంటే "అవును" అన్నా, "కాదు" అన్నా ఖరీదు తక్కువేమీ కాదు. "అవును" అంటే, హూతీల ప్రధాన పోషకుడైన ఇరాన్‌తో ముఖాముఖి తలపడాల్సి వస్తుంది. ఆ దేశంతో పాకిస్తాన్‌కు సుమారు 900 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. ఇస్లామాబాద్ నెలల తరబడి వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య మధ్యవర్తిత్వం నెరపుతోంది, ఇరాన్ వెలుపల అత్యధిక షియా జనాభా ఉన్న దేశాల్లో పాకిస్తాన్ ఒకటి. ఇస్లామాబాద్ వేదికగా కుదిరిన జూన్ 17నాటి ఒప్పంద పత్రం తర్వాత, ఇరుపక్షాల మధ్య సంధానకర్తగా తన పాత్రను పాక్ కాపాడుకోవాలనుకుంటోంది; ఇరాన్‌తో వైరం ఆ పాత్రనే ప్రమాదంలో పడేస్తుంది. భారత సరిహద్దు, తాలిబాన్ పాలిత అఫ్ఘనిస్తాన్ మధ్య సైన్యం ఇప్పటికే సాగిలబడి ఉంది, ఇమ్రాన్ ఖాన్ పార్టీ పీటీఐ ఇస్లామాబాద్‌పై నిర్వహిస్తున్న ర్యాలీ దేశీయ రాజకీయాలు ఏమాత్రం ప్రశాంతంగా లేవని చాటుతోంది. కార్ప్స్ కమాండర్లు మే 9 తరహా అల్లర్లపట్ల ఇప్పటికే హెచ్చరించారు కూడా. సౌదీ పక్షాన యుద్ధంలోకి దిగితే, పాక్ లోపలి మతపరమైన చీలిక రేఖలు మరింత లోతవుతాయన్న భయం అర్థం చేసుకోదగినదే. పాకిస్తాన్‌లో సున్నీ, షియా వర్గాల మధ్య గతంలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు, ఒక పొరుగు మిత్రదేశంతో కలిసి ఒక మతపరమైన శిబిరం తరఫున యుద్ధం చేస్తున్నారన్న భావన వ్యాపిస్తే, తిరిగి తలెత్తే అవకాశాన్ని విస్మరించలేం. "కాదు" అనడం కూడా చౌక కాదు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి పాక్ సైనికులు, యుద్ధ విమానాలు కింగ్ అబ్దులాజీజ్ ఎయిర్ బేస్‌లో ఉన్నారని, రియాద్‌లోని కూటమి సచివాలయానికి పాకిస్తానే నాయకత్వం వహిస్తోందని ఈ వ్యాసం సూచిస్తోంది. 2015లో పాక్ నిరాకరించినప్పుడే సౌదీతో సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రెండు ఒప్పందాలు, గట్టి హామీల తర్వాత వెనక్కి తగ్గడం దానికంటే ఎన్నో రెట్లు ఎక్కువ నష్టాన్ని తెస్తుంది. సౌదీ ఆర్థిక సాయం, అక్కడ పనిచేసే లక్షలాది పాక్ కార్మికులు పంపే డబ్బు, ఇంధన సరఫరాలు -ఇవన్నీ ఈ సంబంధంపైనే ఆధారపడి ఉన్నాయి.

ఈ సంకటం నుంచి బయటపడే మార్గం ఒక స్పష్టమైన తేడాను బహిరంగంగా గీయడమే: సౌదీ అరేబియాను రక్షించడం వేరు, యెమెన్‌లో యుద్ధం చేయడం వేరు. సౌదీ గగనతలాన్ని, స్థావరాలను, పవిత్ర స్థలాలను కాపాడటం ఒక నిబద్ధత అయితే, హూతీల భూభాగంపై దాడి చేయడం మరొకటి. పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కూడా ప్రస్తుతం హూతీలపై పోరాట చర్యల్లో సౌదీ బలగాలు మాత్రమే పాల్గొంటున్నాయని, పాక్, టర్కీ బలగాలు సహాయక పాత్రలో ఉన్నాయని చెప్పడం ఇదే తేడాను ప్రతిబింబిస్తోంది. అయితే దాడులు యెమెన్ నుంచే వస్తున్నందున ఈ రేఖ చాలా త్వరగా చెరిగిపోతుంది. గగనతల రక్షణ నౌకా భద్రతగా మారుతుంది, నౌకా భద్రత ప్రయోగ స్థావరాలపై దాడులుగా మారుతుంది. ఇలాంటి జారుడు మెట్ల మీద జాగ్రత్త అవసరం. 2015లో ఈ ప్రశ్నను తేల్చిన పాక్ పార్లమెంటు, ఏదైనా సైనిక మోహరింపు జరగడానికి ముందు మరోసారి దీన్ని చర్చించాలి. కూటమి ప్రకటన కూడా ప్రతి దేశపు జాతీయ చట్టాలకు లోబడే చర్యలని చెప్పడం ఈ పార్లమెంటరీ ఆమోదానికి ఆస్కారం ఇస్తోంది. ఒప్పందం అమలు వివరాలు గోప్యమని సైన్యం ప్రతినిధి చెప్పినప్పటికీ, దేశాన్ని యుద్ధంలోకి నెట్టగల నిర్ణయాల్లో కనీస పారదర్శకత ప్రజాస్వామ్య అవసరం; బలగాల సంఖ్య, పాత్ర, పరిమితులను పార్లమెంటుకు, ప్రజలకు స్పష్టంగా చెప్పాలి. అదే సమయంలో, రాజకీయ మార్గాన్ని కూడా పాక్ అనుసరించవచ్చు, హూతీలతో దౌత్యపరంగా సంప్రదింపులు జరపవచ్చు. రియాద్, టెహ్రాన్ రెండింటితోనూ మాట్లాడగలగడం ఇస్లామాబాద్‌కు ఉన్న అరుదైన ఆస్తి. సైనికులను ఖర్చు చేసే ముందు, ఆ ఆస్తిని మధ్యవర్తిత్వం కోసం వినియోగించాలి. ఇదే సమయంలో యెమెన్‌లో సౌదీ మద్దతున్న ప్రభుత్వం హూతీల అధీనంలోని ప్రాంతాలపై భారీ దాడిని ప్రారంభించింది, ఇది పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేసే ప్రమాదముంది. ఈ మొత్తం పరిణామం భారత్‌కు కూడా ముఖ్యమైనదే. పాకిస్తాన్ పశ్చిమాసియా సంఘర్షణలో మరింత లోతుగా చిక్కుకుంటే, దాని సైనిక, ఆర్థిక దృష్టి చీలుతుంది, ఇది దక్షిణాసియా భద్రతా సమీకరణాలపై ప్రభావం చూపవచ్చు. చివరికి, ఒప్పందం అంటే శాంతికాలంలో చేసుకునే వాగ్దానం. తదుపరి క్షిపణి పడకముందే, ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోవడానికి ఏమి చెల్లించడానికి సిద్ధంగా ఉందో పాకిస్తాన్ నిర్ణయించుకోవాలి!

---

## పనికొచ్చే పలుకు



## కెరీర్ అంటే స్ప్రింట్ కాదు ఎండ్యూరెన్స్ రన్!

"ఇన్‌స్టాలో ఓ అబ్బాయి 24 ఏళ్లకే స్టార్టప్ ఫౌండర్, నేనేమో ఇంకా జూనియర్ పొజిషన్‌లో ఉన్నాను." ఇలాంటి ఆలోచన మనసులో ఎప్పుడైనా మెదిలిందా? ఎవరో మూడు నెలల్లో ప్రమోషన్ తెచ్చుకున్నారని, ఇంకెవరో ఒక్క రీల్‌తో ఓవర్‌నైట్ సెలబ్రిటీ అయ్యారని చూసి, "నా కెరీర్ ఎందుకింత స్లోగా ఉంది?" అనుకుంటాం. కానీ అసలు నిజమేంటంటే, కెరీర్ అనేది పరుగు పందెం కాదు, అదొక మారథాన్. వేగం కాదు, నిలకడే గెలుపును నిర్ణయిస్తుంది.

మ్యూచువల్ ఫండ్స్ గురించి విన్నారా? ఎస్ఐపీ అంటే నెలనెలా చిన్న మొత్తం పెట్టుబడి పెట్టడం. మొదటి ఏడాది ఫలితం పెద్దగా కనిపించదు, రెండో ఏడాదీ అంతంతమాత్రమే. కానీ పదేళ్ల తర్వాత చూస్తే, కాంపౌండింగ్ మ్యాజిక్ మొదలవుతుంది. మీ కెరీర్ కూడా అంతే. ప్రతిరోజూ మీరు నేర్చుకునే కొత్త స్కిల్, ప్రతి ప్రాజెక్ట్‌లో పడే శ్రమ, ప్రతి సవాలు నుంచి మీరు తెచ్చుకునే పాఠం -ఇవన్నీ మీ "కెరీర్ పోర్ట్‌ఫోలియో"లో చిన్న చిన్న డిపాజిట్లు. తక్షణ రిటర్న్స్ ఉండవు, కానీ సమయం గడిచే కొద్దీ పెట్టుబడి ఊహించనంత పెద్దదవుతుంది. మీరు ఎంత ఎక్కువ సమయం, శ్రమ పెట్టుబడిగా పెడితే, రిటర్న్స్ అంత గొప్పగా ఉంటాయి.

చాలామంది కెరీర్ ఆరంభంలో ఒక తప్పు చేస్తారు: "ముందు నాకు ఏం కావాలో క్లారిటీ వస్తే, తర్వాత పనిలోకి దిగుతాను" అనుకుంటారు. కానీ నిజానికి క్లారిటీ ఆలోచనల నుంచి రాదు, అనుభవం నుంచి వస్తుంది. ఒక ఉద్యోగంలో ఏడాది పనిచేస్తేనే, మీకు ఏ పని నచ్చుతుందో, ఏది కాదో తెలుస్తుంది. ఒక కొత్త స్కిల్ నేర్చుకుంటూ ఉంటేనే, మీ బలాలు ఏమిటో బయటపడతాయి. ఇది ఒక జీపీఎస్ లాంటిది. మీరు కదలడం మొదలుపెట్టకపోతే, అది మీకు సరైన దారి చూపించలేదు. కదులుతూ ఉంటేనే, "ఇటు తిరగండి, అటు వెళ్లండి" అని మార్గదర్శనం ఇస్తుంది. అలాగే, ఎంత ఎక్కువ శ్రమ పెడితే, మీ లక్ష్యాలపై స్పష్టత అంతగా పెరుగుతుంది.

ఇన్‌స్టాగ్రామ్ మోటివేషనల్ కోట్స్ చదివితే ఆత్మవిశ్వాసం రాదు. అది ఎలా వస్తుందంటే, మీరు ఒక కష్టమైన పనిని పూర్తి చేసినప్పుడు, "అరే, ఇది కూడా చేయగలిగాను" అనే అనుభూతి నుంచి. ప్రతి చిన్న విజయం, మీపై మీకు నమ్మకాన్ని పెంచే ఒక ఇటుకలాంటిది. ఆ ఇటుకలు పేరుకుపోయే కొద్దీ, మీరు కొత్త సవాళ్లకు భయపడరు. ఇంటర్వ్యూల్లో, మీటింగ్స్‌లో, కొత్త ప్రాజెక్టుల్లో మీరు ఇచ్చే ఆత్మవిశ్వాసం, మీ ప్రతిభ కంటే మీ శ్రమ చరిత్ర నుంచే పుడుతుంది.

"అతనికి లక్ ఉంది, అందుకే మంచి ఛాన్స్ దొరికింది" అని అంటుంటాం. కానీ గమనించండి -అవకాశాలు సాధారణంగా ఎక్కువ కాలంగా శ్రమిస్తున్నవాళ్లనే వెతుక్కుంటూ వస్తాయి. ఎందుకంటే, మీరు ఎంత ఎక్కువకాలం, ఎంత నాణ్యంగా పనిచేస్తే, అంతమందికి మీ పని కనిపిస్తుంది, అంతమందికి మీరు గుర్తుంటారు. ఒక మంచి మేనేజర్, ఒక సహోద్యోగి, ఒక క్లయింట్ -వీళ్లంతా మీ గురించి ఇతరులకు చెబుతారు. ఇదే "నెట్‌వర్కింగ్ ఎఫెక్ట్". ఇందుకే దీర్ఘకాలం పెట్టుబడి పెట్టేవాళ్లకు అవకాశాలు సహజంగా లభిస్తాయి.

చివరిగా ఒక మాట

కెరీర్ ఒక్క రాత్రిలో నిర్మించేది కాదు, అది ఇటుక ఇటుకగా కట్టే భవనం. మీరు ఎంత సమయం, శ్రమ ఇందులో పెట్టుబడిగా పెడితే, ఆ భవనం అంత బలంగా, ఎత్తుగా ఉంటుంది. కాబట్టి ఇవాళ మీరు పెట్టే ప్రతి చిన్న ప్రయత్నాన్ని తక్కువగా చూడకండి. అది ఇప్పుడు కనిపించకపోవచ్చు, కానీ రాబోయే సంవత్సరాల్లో అదే మీకు స్పష్టతను, ఆత్మవిశ్వాసాన్ని, కొత్త అవకాశాలను తెచ్చిపెట్టే పునాదిగా మారుతుంది. పరుగు ఆపకండి, ఎందుకంటే ఈ మారథాన్‌లో గెలిచేది వేగంగా పరుగెత్తేవాడు కాదు, ఆపకుండా పరుగెత్తేవాడు!

---

# పతకాలు తగ్గాయి.. ప్రశ్నలు పెరిగాయి!

**ఒలింపిక్స్ ఆతిథ్యం కలలు కంటున్న భారత్‌కు, ఐచీ-నగోయా ఆసియా క్రీడలు ఒక కఠినమైన అద్దం చూపించాయి. హాంగ్జౌలో 106 పతకాలు సాధించిన దేశం, ఈసారి 85తో సరిపెట్టుకుంది, వంద పతకాల లక్ష్యం అందలేదు. స్వర్ణాలు 28నుంచి 21కి పడిపోయాయి. చివరి రెండు రోజుల్లో వచ్చిన 11 స్వర్ణాలే పరువు కాపాడాయి. క్రికెట్, కబడ్డీ, హాకీ జట్లు మెరిశాయి, కానీ ఈత, జిమ్నాస్టిక్స్, ఫెన్సింగ్‌వంటి వ్యక్తిగత క్రీడల్లో భారత్ ఎక్కడా కనిపించలేదు. ఒక్క ఈతలోనే చైనా 54 పతకాలు గెలిచింది, మనం ఆ పోటీ దరిదాపుల్లోకి కూడా రాలేకపోయాం. వెలుగులూ లేకపోలేదు -17 ఏళ్ల విలుకత్తె కుంకుమ్ మొహద్ నుంచి 44 ఏళ్ల తర్వాత స్వర్ణం గెలిచిన మహిళా హాకీ జట్టు వరకు. కానీ పునాది బలపడకుండా ఒలింపిక్ బిడ్ వేస్తే, ఆ కల అంతర్జాతీయ ఇబ్బందిగా మారవచ్చు!**



2036 ఒలింపిక్ క్రీడల ఆతిథ్యాన్ని ఆశిస్తున్న భారత్‌కు, ఐచీ-నగోయా ఆసియా క్రీడలు ఒక కఠినమైన వాస్తవ పరీక్షగా మారాయి. గత హాంగ్జౌ క్రీడల్లో 650కి పైగా క్రీడాకారుల బృందంతో 106 పతకాలు సాధించిన భారత్, ఈసారి దాదాపు 500మంది అథ్లెట్లతో 85 పతకాలకే పరిమితమైంది. మొత్తం 21 స్వర్ణ, 27 రజత, 37 కాంస్య పతకాలతో నాలుగో స్థానంలో నిలిచినా, ఈ సంఖ్య అంతర్గతంగా అంచనా వేసుకున్న వంద పతకాల లక్ష్యానికి తగ్గింది. అథ్లెట్ల సన్నద్ధత కోసం వందల కోట్ల ప్రజాధనం ఖర్చు చేసిన నేపథ్యంలో, దీనిపై లోతైన సమీక్ష తప్పదు. స్వర్ణాల సంఖ్య హాంగ్జౌలోని 28 నుంచి ఏడు తగ్గి 21కి చేరింది. చివరి రెండు రోజుల్లో విలుకాండ్రు, బాక్సర్లు, మల్లయోధులు, హాకీ, క్రికెట్ క్రీడాకారుల ప్రదర్శనతో 11 స్వర్ణాలు రావడంతోనే ఈ మాత్రం గౌరవం దక్కింది. చివరి రోజు ఒక్కటే తొమ్మిది పతకాలు, వాటిలో ఐదు స్వర్ణాలు వచ్చాయి. ఉజ్బెకిస్తాన్‌తో స్వర్ణాల సంఖ్యలో సమమైనా (ఇద్దరికీ 21), రజత పతకాలు ఎక్కువగా ఉండటంతో భారత్ తన నాలుగో స్థానాన్ని కాపాడుకుంది. ఈ 21 స్వర్ణాల్లో 13 జట్టు క్రీడల నుంచే వచ్చాయి. క్రికెట్, కబడ్డీ, హాకీ క్రీడల్లో భారత జట్లు క్లీన్ స్వీప్ చేశాయి, అంటే పురుషులు, మహిళలు రెండు విభాగాల్లోనూ స్వర్ణాలు గెలిచాయి. ఇదంతా ఒక కఠినమైన వాస్తవాన్ని స్పష్టం చేస్తోంది: బహుళ క్రీడా పోటీల్లో విజయాన్ని నిర్ణయించే, అత్యధిక పతకాలు అందించే వ్యక్తిగత క్రీడలైన అథ్లెటిక్స్, ఈత, జిమ్నాస్టిక్స్, ఫెన్సింగ్, సైక్లింగ్ వంటి వాటిలో భారత్ తన స్థాయిని పెంచుకోవాల్సి ఉంది.

ఈ అంతరం ఎంత పెద్దదో అర్థం కావాలంటే చైనాను చూడాలి. మొత్తం 341 పతకాలతో (169 స్వర్ణాలతో సహా) పరుగెత్తిన చైనా, ఈత కొలనులోనే 54 పతకాలు సాధించింది. అథ్లెటిక్స్ మినహా, ఇతర జల క్రీడల్లో భారత్ ఎక్కడా కనిపించలేదు. కేవలం ఒక క్రీడలో చైనా సాధించిన పతకాల సంఖ్య, మన మొత్తం పతకాల సంఖ్యలో మూడింట రెండొంతులకు దగ్గరగా ఉంది. ఒలింపిక్స్‌లో కూడా పతకాల ఆధిక్యం ఈత, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్ వంటి వ్యక్తిగత క్రీడల్లోనే ఉంటుంది కాబట్టి, ఈ లోటు మరింత తీవ్రమైనది. పారిస్ 2024 ఒలింపిక్స్‌లో భారత్ సాధించింది కేవలం ఆరు పతకాలే (ఒక రజతం, ఐదు కాంస్యాలు), అందులో స్వర్ణం లేదు. ఈ నేపథ్యంలో ఆసియా క్రీడల్లో కనిపించిన బలహీనతలు ఒలింపిక్ వేదికపై మరింత పెద్దవిగా కనిపిస్తాయి. అదే సమయంలో కొన్ని సానుకూల అంశాలనూ విస్మరించకూడదు. భారత్ 310 మంది అరంగేట్ర క్రీడాకారులను బరిలోకి దించి, లాస్ ఏంజెలెస్ 2028 ఒలింపిక్స్‌కు ముందు అథ్లెట్లు-పతకాల నిష్పత్తిలో స్వల్ప మెరుగుదల నమోదు చేసింది. పలు చారిత్రక ప్రదర్శనలు ఆనందించదగినవి. 17 ఏళ్ల కొత్త రికర్వ్ విలుకత్తె కుంకుమ్ మొహద్, కొరియా మహిళల ఆధిపత్యాన్ని బద్దలు కొట్టి, విలువిద్య జట్టు ఐదు స్వర్ణాలు గెలవడానికి దోహదపడటం ఒక నిర్ణయాత్మక క్షణం. ట్రాప్ షూటర్ నీరు దండా, గోల్ఫ్ క్రీడాకారిణి ప్రణవి ఉర్స్, మల్లయోధుడు సుజీత్ కల్కల్ ఆకట్టుకున్నారు. పారిస్ ఒలింపిక్స్ రజత విజేత చైనాను ఓడించి, 44 ఏళ్ల తర్వాత స్వర్ణం గెలిచిన భారత మహిళా హాకీ జట్టు ప్రదర్శన ప్రత్యేకంగా నిలిచింది.

లవ్లీనా బోర్గోహైన్, అమన్ సెహ్రావత్, మీరాబాయి చాను, విత్యా రామ్‌రాజ్, గుర్వీర్ సింగ్ అంచనాలకు తగ్గట్టుగా రాణించారు. బాక్సర్లు, మల్లయోధులు, గోల్ఫర్లు గుర్తించదగిన మెరుగుదల కనబరిచారు. విలువిద్య, హాకీలో లభించిన ఒలింపిక్ అర్హత స్థానాలు ఉత్సాహాన్ని మరింత పెంచాయి. మహిళలు పురుషులతో సమానంగా పతకాలు సాధించడం, అంటే ఇద్దరూ చెరో 38 పతకాలు అందించడం మరో ప్రోత్సాహకరమైన సంకేతం. అయితే, నాణేనికి మరో వైపు కూడా ఉంది. భారత్‌కు ప్రధాన పతకాల వనరులైన అథ్లెటిక్స్ (24 పతకాలు), షూటింగ్ (15 పతకాలు) కలిపి 2023తో పోలిస్తే 12 పతకాలు తక్కువగా అందించాయి. షట్లర్లు వెనుకబడ్డారు, టెన్నిస్ క్రీడాకారులు 40 ఏళ్ల తర్వాత పతకం లేకుండా తిరిగొచ్చారు. పీవీ సింధు, మను భాకర్ ఆశించినంతగా రాణించలేకపోయారు. ఈ పరిస్థితిని సరిదిద్దుకునేందుకు, అథ్లెట్లకు ఇచ్చే నిధులపై కఠినమైన పరిశీలన, దీర్ఘకాలిక దృష్టితో రూపొందించిన సవరించిన 'ఖేలో ఇండియా' పథకాన్ని సమర్థంగా అమలు చేయడం అత్యవసరం. మొదటిది, ఏ క్రీడకు ఎంత ఖర్చు పెడుతున్నారు, ఆ ఖర్చుకు తగిన ఫలితం వస్తోందా? అన్న లెక్కలు పారదర్శకంగా బహిర్గతం కావాలి. రెండోది, పతకాల సామర్థ్యమున్న వ్యక్తిగత క్రీడలకు చిన్న వయసు నుంచే ప్రతిభాన్వేషణ, శాస్త్రీయ శిక్షణ, అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు కల్పించాలి. మూడోది, క్రీడా సంఘాల్లో నిర్వహణ లోపాలు, రాజకీయ జోక్యం తగ్గి, ప్రతిభకే ప్రాధాన్యం దక్కాలి. నాలుగోది, ఈత కొలనులు, అథ్లెటిక్స్ ట్రాకులు, జిమ్నాస్టిక్స్ హాళ్లవంటి మౌలిక వసతులు గ్రామీణ, చిన్న పట్టణ ప్రాంతాలకూ చేరాలి. భారత క్రీడా ప్రమాణాలను పెంచకుండా ఒలింపిక్ ఆతిథ్యం కోసం ముందుకెళ్తే, అది అంతర్జాతీయ ఇబ్బందికి ఒక కౌంట్‌డౌన్‌గా మారే ప్రమాదం ఉండకపోదు. ఒలింపిక్స్ ఆతిథ్యం అంటే కేవలం స్టేడియాలు, ఏర్పాట్లు మాత్రమే కాదు, ఆ వేదికపై దేశ క్రీడాకారులు గర్వంగా నిలబడగలగడం కూడా; ఆ రెండూ కలిసినప్పుడే కల సార్థకమవుతుంది! ■

---



ఒక కుర్రాడు జనవరిలో జిమ్‌లో చేరి, మార్చికల్లా సిక్స్ ప్యాక్ రాలేదని వదిలేశాడు. పక్కనే ఒకాయన రోజూ ఆరేళ్లుగా వాకింగ్ చేస్తున్నాడు, ఇప్పుడు ఆయన ఆరోగ్యం చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. చాలామంది ఏడాదిలో సాధించేది ఎక్కువ ఊహించుకుంటారు, పదేళ్లలో సాధించేది తక్కువ అంచనా వేస్తారు. నిజమైన సంపద రాత్రికి రాత్రే రాదు, అది దశాబ్దాల నిలకడైన క్రమశిక్షణ నుంచే పుడుతుంది. రోజూ వేసే చిన్న అడుగులే చివరికి పెద్ద గమ్యాన్ని చేరుస్తాయి.

-మహాదేవ

---

## వింతల్లో వింతలు

## ప్రార్థన వేళ 'అతిథి'గా వచ్చిన రకూన్!



న్యూయార్క్‌లోని గ్రీన్‌విచ్‌లో ఉన్న సెయింట్ జోసెఫ్స్ చర్చిలో సెప్టెంబర్ 25న కొవ్వొత్తుల వెలుగులో 'నైట్‌ఫైర్' ప్రార్థన జరుగుతోంది. ఇంతలో ఒక రకూన్ ఎంచక్కా మెట్లెక్కి, ముందు తలుపు తోసుకుని లోపలికి వచ్చేసింది! హాల్‌లో దాన్ని చూసిన ఫాదర్ జోనా టెల్లర్ మర్యాదగా "బయటకు వెళ్లు నాయనా" అని చెప్పగా, అది కిందకు దిగి 6వ అవెన్యూలో పరుగందుకుంది. "సిటీలో వీటిని ఎప్పుడూ చూడలేదు!" అని ఒక బాటసారి ఆశ్చర్యపోయాడు. సరిగ్గా సెయింట్ ఫ్రాన్సిస్ పండుగ, జంతువులకు ఆశీర్వాదం ఇచ్చే వేడుకకు వారం ముందే ఈ 'భక్తుడు' రావడం విశేషం!



# ‘ఆర్సీ17’.. మైథాలజీ టచ్?

రామ్‌చరణ్, దర్శకుడు సుకుమార్ కాంబోలో ‘ఆర్సీ17’ ప్రాజెక్టు రానున్న సంగతి తెలిసిందే. ‘రంగస్థలం’ తర్వాత వీరిద్దరి కలయిక కావడంతో ప్రాజెక్టుపై అంచనాలు భారీగా ఉన్నాయి. సినిమా ఎప్పుడు మొదలవుతుందా? అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న వేళ.. తాజాగా ‘ఆర్సీ17’ జానర్‌కు సంబంధించి ఓ క్రేజీ రూమర్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇప్పటికే సినిమా స్క్రిప్ట్ విషయంలో సుకుమార్ పలు వర్షన్లపై వర్క్ చేస్తున్నారనే టాక్ ఉంది. తొలుత ఇది ఇంటెన్స్ యాక్షన్‌తో కూడిన గ్యాంగ్‌స్టర్ డ్రామా అంటూ వార్తలొచ్చాయి. ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రచారం మొదలైంది.

‘ఆర్సీ17’కు మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌ను సుకుమార్ ఎంచుకున్నారనేది తాజా రూమర్. నిజానికి రామ్‌చరణ్‌ను మైథాలజీ టచ్ ఉన్న పవర్‌ఫుల్ పాత్రలో చూడాలని అభిమానులు చాలాకాలంగా కోరుకుంటున్నారు. ఆయన ఇమేజ్‌కు తగ్గ సాలిడ్ కాన్సెప్ట్ కుదిరితే.. ఈ జానర్‌లో చరణ్ మరో రేంజ్‌లో కనిపించే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఈ రూమర్ నిజమైతే సినిమాపై అంచనాలు మరింత పెరగడం ఖాయం. అయితే ‘ఆర్సీ17’ కథ, జానర్‌కు సంబంధించి ఇప్పటివరకు మేకర్స్‌నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కాబట్టి మైథాలజీ బ్యాక్‌డ్రాప్ అన్నది ప్రస్తుతానికి రూమర్‌గానే చూడాలి. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా దసరా సందర్భంగా ముహూర్త కార్యక్రమాలతో ప్రారంభం కానుందని టాక్. అసలు సుకుమార్ ప్లాన్ ఏంటనేది అధికారిక ప్రకటన వచ్చే వరకు ఈ కన్ఫ్యూజన్ కనిపించేది, వినిపించేదే!




# ‘రామాయణ’.. ట్రైలర్-2 వచ్చేస్తుందా?

భారతీయ సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారీ ప్రాజెక్టుల్లో ‘రామాయణ’ ఒకటి. బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఎపిక్ మూవీలో రణ్‌బీర్‌కపూర్, సాయిపల్లవి, యష్ వంటి అగ్ర తారలు నటిస్తున్నారు. రెండు భాగాలుగా రూపొందుతున్న చిత్రంలో తొలి భాగాన్ని దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే సినిమాపై అంచనాలు పెంచేలా ట్రైలర్‌ను విడుదల చేశారు. విజువల్స్, భారీ సెట్స్, పాత్రల లుక్స్‌తో ఈ ట్రైలర్‌కు మంచి స్పందన లభించింది. ఇక ఇప్పుడు ‘రామాయణ’ నుంచి మరో ఆసక్తికరమైన అప్‌డేట్ వినిపిస్తోంది.

త్వరలోనే ట్రైలర్-2ను విడుదల చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారనే బజ్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. రానున్న కొద్ది రోజుల్లోనే రెండో ట్రైలర్ ప్రేక్షకుల ముందుకు రావచ్చని ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఈ వార్త ఎంతవరకు నిజమన్నది తెలియాలంటే మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సిందే. ఇక ‘రామాయణ’కు హాలీవుడ్ స్టార్ కంపోజర్ హాన్స్ జిమ్మర్‌తోపాటు ఏఆర్ రెహమాన్ సంగీతం సమకూరుస్తున్నారు. నమిత్ మల్హోత్రా, యష్ భారీస్థాయిలో నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. మరి ట్రైలర్-2లో మేకర్స్ ఇంకెన్ని సర్‌ప్రైజ్‌లు చూపించబోతున్నారో చూడాలి.

# ఓటీటీలో అన్నదమ్ముల హవా!

సౌత్‌లో స్టార్ హీరోలుగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సూర్య, కార్తీ మరోసారి వార్తల్లో నిలిచారు. ఈసారి థియేటర్లలో కాకుండా ఓటీటీ వేదికలపై తమ సత్తా చాటుతున్నారు. అన్న సూర్య, తమ్ముడు కార్తీ నటించిన రెండు సినిమాలు ఒకేసారి వేర్వేరు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో టాప్ ట్రెండింగ్‌లో నిలవడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. సూర్య హీరోగా మమితా బైజు హీరోయిన్‌గా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ థియేటర్లలో మంచి విజయాన్ని అందుకుంది.

ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.260 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. థియేట్రికల్ రన్ తర్వాత నెట్‌ఫ్లిక్స్‌లోకి వచ్చిన ఈ సినిమా.. కొద్ది రోజుల్లోనే ఇండియా ట్రెండింగ్‌లో నంబర్ వన్ స్థానాన్ని దక్కించుకుంది. అంతేకాదు.. నాన్-ఇంగ్లీష్ సినిమాల విభాగంలో గ్లోబల్ స్థాయిలోనూ టాప్ ప్లేస్‌లో నిలిచింది. మధ్యలో ర్యాంక్ మారినా.. తాజాగా మరోసారి నంబర్ వన్ స్థానానికి చేరుకుంది.

మరోవైపు కార్తీ నటించిన ‘సర్దార్-2’ కూడా ఓటీటీలో దూసుకుపోతోంది. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ స్పై థ్రిల్లర్‌కు థియేటర్లలో ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. అయితే ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ మొదలైన తర్వాత సీన్ మారింది. విడుదలైన కొద్ది గంటల్లోనే నంబర్ వన్ ట్రెండింగ్ స్థానాన్ని అందుకుంది. ఏజెంట్ సర్దార్‌గా కార్తీ నటన, యాక్షన్ అంశాలు, అంతర్జాతీయ ముప్పు చుట్టూ సాగే కథ డిజిటల్ ఆడియన్స్‌ను ఆకట్టుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇలా ఒకే సమయంలో సూర్య, కార్తీ సినిమాలు రెండు ప్రముఖ ఓటీటీ వేదికల్లో టాప్ ట్రెండింగ్‌లో నిలవడం వారి డిజిటల్ క్రేజ్‌ను మరోసారి చాటుతోంది. థియేటర్లతో పాటు ఓటీటీలోనూ అన్నదమ్ముల సినిమాలకు ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణ ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.





# మళ్లీ సెట్స్‌లోకి బాలయ్య

నందమూరి బాలకృష్ణ హీరోగా, గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ‘దాదా’. జులైలో ఈ సినిమా షూటింగ్ సందర్భంగా బాలకృష్ణ గాయపడటంతో కొంతకాలం చిత్రీకరణకు దూరంగా ఉన్నారు. తాజాగా ఆయన మళ్లీ సెట్స్‌లో అడుగుపెట్టారు. ప్రస్తుతం మైసూర్‌లో జరుగుతున్న కీలక షెడ్యూల్‌లో బాలయ్య పాల్గొంటున్నారు. ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణతోపాటు పలువురు నటులు పాల్గొంటుండగా.. సినిమాలోని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్టు చిత్రబృందం తెలిపింది. దీంతో షూటింగ్ తిరిగి జోరందుకున్నట్లు తెలుస్తోంది. ‘వీరసింహారెడ్డి’ తర్వాత బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కలిసి పనిచేస్తున్న సినిమా కావడంతో ‘దాదా’పై మంచి అంచనాలు ఉన్నాయి. బాలయ్యను మరింత మాస్ యాక్షన్ అవతార్‌లో చూపించేందుకు దర్శకుడు ఈ చిత్రాన్ని స్టైలిష్ కమర్షియల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, బాలయ్య లుక్ సినిమాపై ఆసక్తిని పెంచాయి. ఈ చిత్రంలో బాలకృష్ణకు జోడీగా కాజల్ అగర్వాల్ నటిస్తుండగా.. మంచు మనోజ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 24న ‘దాదా’ను థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. బాలయ్య రీఎంట్రీతో షూటింగ్ మరింత వేగం పుంజుకోవడంతో అభిమానుల్లోనూ సినిమాపై ఆసక్తి పెరుగుతోంది.

## హాట్ స్టార్!



అనుపమ పరమేశ్వరన్

# ‘ఎపిక్’.. ఓటీటీలోకి వచ్చేస్తోంది!

టాలీవుడ్‌లో ఇటీవల వచ్చిన రొమాంటిక్ కామెడీ సినిమాల్లో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటించిన ‘ఎపిక్’ ఒకటి. ‘90ల బయోపిక్’ వెబ్ సిరీస్‌కు సీక్వెల్‌గా దర్శకుడు ఆదిత్య హాసన్ తెరకెక్కించిన సినిమాపై విడుదలకు ముందు మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అయితే థియేటర్లలో ఆ అంచనాలను అందుకోలేకపోయిన ఈ సినిమా.. ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ‘ఎపిక్’ డిజిటల్ హక్కులను సొంతం చేసుకుంది. అక్టోబర్ 9నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్‌కు రానున్నట్టు అధికారికంగా ఖరారైంది. అంతేకాదు.. పాన్ ఇండియా భాషల్లో ‘ఎపిక్’ను అందుబాటులోకి తీసుకురానున్నారు. దీంతో థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు ఇప్పుడు ఇంటినుంచే ఈ సినిమాను చూసే అవకాశం దక్కనుంది. ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య తమ పాత్రల్లో కనిపించగా.. శివాజీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. రొమాంటిక్ కామెడీ అంశాలతో తెరకెక్కిన చిత్రానికి నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. థియేట్రికల్ రన్ పూర్తిచేసుకున్న ‘ఎపిక్’కు ఓటీటీ రిలీజ్‌తో ఎలాంటి స్పందన వస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా పాన్ ఇండియా భాషల్లో అందుబాటులోకి వస్తుండటంతో డిజిటల్ ఆడియన్స్ ఈ సినిమాను ఎలా రిసీవ్ చేసుకుంటారో చూడాలి.



# ‘డ్యూ డేట్’.. బర్నింగ్ ఇష్యూపై కోర్ట్‌రూమ్ డ్రామా



ప్రతి ఒక్కరి జీవితంలో కీలకమైన ఓ అంశం చుట్టూ సరికొత్త కమర్షియల్ కథాంశంతో తెరకెక్కుతున్న చిత్రం ‘డ్యూ డేట్’. లోమేష్ పుడిపెద్ది హీరోగా, జయశ్రీ హీరోయిన్‌గా నటిస్తున్న సినిమాలో ప్రణీత పట్నాయక్, విజ్ఞాని, సీనియర్ నటుడు కృష్ణభగవాన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఆనంద్.కె దర్శకత్వం వహిస్తున్న చిత్రాన్ని వరిష్ స్టూడియోస్ పతాకంపై పవన్ తరిగోపుల, ఏలూరు శ్రీను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవల పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైన సినిమా.. తాజాగా హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ మొదలుపెట్టుకుంది. ప్రస్తుతం ప్రధాన తారాగణంతోపాటు నూతన నటీనటులపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్టు మేకర్స్ వెల్లడించారు. హైదరాబాద్‌లో ప్రారంభమైన తొలి షెడ్యూల్ సుమారు 15 రోజులపాటు కొనసాగనుంది. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ చర్చించుకునే ఓ ముఖ్యమైన బర్నింగ్ ఇష్యూ ఆధారంగా సినిమాను రూపొందిస్తున్నట్టు నిర్మాతలు తెలిపారు. వినోదంతో పాటు ప్రేక్షకులను ఆలోచింపజేసేలా ఈ కమర్షియల్ కోర్ట్‌రూమ్ డ్రామాను తెరకెక్కిస్తున్నట్లు పేర్కొన్నారు. టైటిల్ నుంచి ప్రతి సన్నివేశం వరకు కొత్త అనుభూతిని అందించేలా సినిమా ఉంటుందని, కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రంగా రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ చిత్రానికి చెంచు జింక సినిమాటోగ్రాఫర్‌గా, హరీష్ మీనన్ రచయితగా, సత్య గిడుటూరి ఎడిటర్‌గా, జవ్వాడి నాయుడు ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న ‘డ్యూ డేట్’ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.